RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 57 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శనివారం, ఆగస్టు, 16, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/-

MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 57 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Saturday, August, 16, 2025 | PAGES : 8 RS : 4 /-



## ప్రపంచ నగరాలతో పోటీపడుతూ..

# ముందుకువెళ్తున్నాం

**- గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు**

**- మూసీ పునరుజ్జీవంతో హైదరాబాద్ వరదకు పరిష్కారం**

**- ప్రపంచానికే ఆదర్శంగా నిలుపుతాం**

**- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి**

**గోల్కొండ,తెలంగాణ దిశ :**
అహింసా పద్ధతిలో మహా సంగ్రామాన్ని గెలిచామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని చెప్పారు. ఈ సందర్భంగా వాయుసేన హెలికాప్టర్లు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ప్రత్యేక ప్రదర్శన ఇవ్వడం, వేదికపై పూల వర్షం కురిపించడం ఈ ఏడాది వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. శుక్రవారం ఉదయం సుమారు 7:30 గంటలకు ప్ర ధాని మోదీ ఎర్రకోటకు చేరుకున్నారు.
రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం త్రివిధ దళాలు, ఢిల్లీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత, వాయుసేనకు చెందిన ఫ్లయింగ్ ఆఫీసర్ రషికా శర్మ సహాయంతో ప్రధాని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ గీతాలాపనతో ఆప్రాంతం మార్మోగగా,21తుపాకులతో గౌరవ వందనం సమర్పించారు. పతాకావిష్కరణ జరిగిన వెంటనే, భారత వాయుసేనకు చెందిన రెండుఎంఐ-17 హెలికాప్టర్లు ఆకాశంలో కనువిందు చేశాయి. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని ప్రదర్శించగా,మరొకటి 'ఆపరేషన్ సిందూర్' బ్యానర్‌ను ప్రదర్శిస్తూ వేదికపై పూల వర్షం కురిపించింది.

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధాని నరేంద్ర మోదీ**

**- వేదికపై పూల వర్షం కురిపించిన ఎంఐ-17 హెలికాప్టర్లు**

**- ఎర్రకోటపై వరుసగా 12వ సారి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని**






## దేశవ్యాప్తంగా ఘనంగా

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ

# వేడుకలు

ఢిల్లీ.: భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా జరుపుకుంటోంది. ఈ చారిత్రక వేడుకల సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోటపై ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాయుసేన హెలికాప్టర్లు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ప్రత్యేక ప్రదర్శన ఇవ్వడం, వేదికపై పూల వర్షం కురిపించడం ఈ ఏడాది వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. శుక్రవారం ఉదయం సుమారు 7:30 గంటలకు ప్రధాని మోదీ ఎర్రకోటకు చేరుకున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం త్రివిధ దళాలు, ఢిల్లీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో సరికొత్త రికార్డు సృష్టించారు. ఎర్రకోట బురుజుల నుంచి ఆయన తన రాజకీయ జీవితంలోనే అత్యంత సుదీర్ఘ ప్రసంగం చేసి, తన పాత రికార్డును తానే అధిగమించారు. ఈసారి ఆయన ఏకధాటిగా 105 నిమిషాల పాటు ప్రసంగించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ ఉదయం 7.33 గంటలకు తన ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ, ఉదయం 9.18 గంటలకు ముగించారు. మొత్తం మీద గంటా 45 నిమిషాల పాటు ఆయన ప్రసంగం కొనసాగింది. గతేడాది (2024) 98 నిమిషాల పాటు ప్రసంగించి నెలకొల్పిన రికార్డును ఈ ఏడాది మోదీ బద్దలు కొట్టారు. ఈ ప్రసంగంతో మోదీ మరో అరుదైన మైలురాయిని కూడా చేరుకున్నారు. ఎర్రకోట నుంచి వరుసగా 12వ సారి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం చేసిన వ్యక్తిగా నిలిచారు.



## ప్రపంచ వేదికపై

## భారత్‌కు సముచిత గౌరవం

# లభిస్తోంది...

**- భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రపంచ నేతలు**

ఢిల్లీ,: భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత్ సాధించిన విజయాలను కొనియాడుతూ, ప్రపంచ వేదికపై దేశానికి 'సముచిత గౌరవం' లభిస్తోందని ప్రశంసించారు. ఫ్రాన్స్, అమెరికాతో దేశాల అధినేతలు కూడా భారత్‌కు అభినందనలు తెలియజేశారు."ఆర్థిక, సామాజిక, శాస్త్రీయ, సాంకేతిక రంగాలతో పాటు ఇతర అనేక రంగాల్లో భారతదేశం సాధించిన విజయాలు అందరికీ తెలిసినవే. అంతర్జాతీయ వేదికపై మీ దేశానికి గొప్ప గౌరవం లభిస్తోంది. ప్రాంతీయ, ప్రపంచ సమస్యల పరిష్కారంలో భారత్ నిర్మాణాత్మక పాత్ర పోషిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని గుర్తుచేసుకుంటూ, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కలిసి పనిచేస్తామని పుతిన్ విశ్వాసం వ్యక్తం చేశారు.



## ప్రసంగంలో మోదీ

# సరికొత్త రికార్డు

**న్యూఢిల్లీ:** 2016లో 96 నిమిషాలు, 2019లో 92 నిమిషాలు, 2023లో 90 నిమిషాల పాటు ప్రసంగించారు. అయితే, 2017లో కేవలం 56 నిమిషాల్లోనే తన ప్రసంగాన్ని ముగించడం విశేషం. ఈ సుదీర్ఘ ప్రసంగంలో ప్రధాని మోదీ తన ప్రభుత్వ విజయాలను సమగ్రంగా వివరించారు. 'నయా భారత్' నిర్మాణం, 2047 నాటికి 'వికసిత భారత్' సాధనే లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణను దేశ ప్రజల ముందు ఉంచారు. ఇది ఆయనకు వరుసగా 12వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం కావడం విశేషం. ఈ వేడుకల్లో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన 2,500 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు, 'మై భారత్' వాలంటీర్లు కూడా పాల్గొన్నారు. వీరంతా జ్ఞానపథ్ వద్ద 'నయా భారత్' లోగో ఆకారంలో కూర్చుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.




## ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకలు

## వేడుకలకు దూరంగా

# రాహుల్, ఖర్గే

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోట వేడుకలకు దూరంగా ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం..



## తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి..

# పోయింది

## కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ ,తెలంగాణ దిశ :**
పంద్రాగస్టు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయిందని, తన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కోల్పోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొని, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నో కులాలు, ఎన్నో మతాలు, ఎన్నో భాషలు, ఎన్నో రాష్ట్రాలు కలిగి ఉన్న వైవిధ్య భారతానికి స్వాతంత్రం సిద్ధించి 79 ఏళ్లు అవుతున్న సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులందరికీ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ తరఫున బీఆర్ఎస్ తరపున హృదయపూర్వకంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం బలిపీఠం ఎక్కిన వేలాది మంది త్యాగధనులకు, ఆనాటి నాయకత్వానికి వినమ్ర పూర్వక శ్రద్ధాంజలి. 14 రాష్ట్రాలతో మొదలైన స్వతంత్ర భారతదేశ ప్రయాణం 28 రాష్ట్రాల వైవిధ్య భారతంగా విలసిల్లుతు ంది అని కేటీఆర్ పేర్కొన్నారు.



## పశ్చిమ బెంగాల్‌లో

## ఘోర రోడ్డు ప్రమాదం..

## 10 మంది దుర్మరణం..

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బర్ధవాన్ ప్రాంతంలో శుక్రవారం ఉదయం 7.30 గంటలకు ఆగి ఉన్న లారీని భక్తులతో వెళ్తున్న బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 35 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.
మృతదేహాలను స్వాధీనం చేసుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆయా ఆస్పత్రులకు తరలించారు. మృతులను బీహార్‌లోని చంపారన్ జిల్లాలోని మోతీహారీ కి చెందిన వారని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 45 మంది యాత్రికులు ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన వారు తమ యాత్రను ప్రారంభించారు. మొదట జార?ండ్‌లోని దేవ్‌గఢ్‌ను సందర్శించారు. అనంతరం దక్షిణ 24 పరగణాల జిల్లాలోని గంగాసాగర్‌ను సందర్శించారు.




## జడ్చర్లలో ఘోర రోడ్డు

# ప్రమాదం...

**బస్సు డ్రైవర్ సహా ఇద్దరు మహిళలు మృతి**

**జడ్చర్ల,తెలంగాణ దిశ :** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం మాచారంవద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మాచారం బ్రిడ్జిపై ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి వోల్వో బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సు డ్రైవర్ సహా ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పలువురు గాయపడ్డారు. ప్రమాదం ధాటికి బస్సు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. అతి కష్టంపై మృతదేహాలను వెలికితీశారు. బస్సు కడపనుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

# కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 15, (తెలంగాణ దిశ) :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కె. కేశవరావు జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, డిసిపి కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను పణంగా పెట్టారని, వారి కుటుంబాలకు కృతజ్ఞతలతో జోహార్లు అర్పించారు. ఆ త్యాగ ఫలంతో స్వాతంత్రం సాధించుకున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ – 2047 నిర్దేశించుకుని లక్ష్యాన్ని సాధించే దిశలో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా పాలనను రూపకల్పన చేసిందని, తదనుగుణంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా గృహజ్యోతి, రేషన్ కార్డుల పంపిణీతో పాటు లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తుందని, అలాగే విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. బస్తీ దవఖానాలు ఏర్పాటు చేసి నిరంతరం వైద్య సేవలను అందింస్తుందన్నారు.

అలాగే రాష్ట్రంలోని వసతి గృహాలలో అన్ని మౌళిక వసతుల కల్పనతో పాటు బుక్స్, యూనిఫామ్స్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను సందేశం ద్వారా వివరించారు. ఈ వేడుకలలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు జానాభాయ్ ని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశరరావు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు శాలువ కప్పి పూల బోకేతో సత్కరించారు.

### స్టాళ్లను సందర్శించిన కలెక్టర్

అనంతరం వేడుకలలో వివిధ శాఖల స్టాళ్ళలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (సెర్ప్), విద్యుత్ శాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఇందిర మహిళా శక్తి వారిచే, గృహనిర్మాణ సంస్థ, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర సంస్థ వారిచే ఏర్పాటు చేసిన స్టాళ్ళను డిసిపి కోటిరెడ్డి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా , విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించారు.

### ప్రశంసా పత్రాల పంపిణీ

ఈ సందర్భంగా జిల్లాలోని ఉద్యోగ ధర్మంలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు ఉద్యోగులకు డిసిపి కోటిరెడ్డి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా విజయేందర్ రెడ్డిలతో కలసి జిల్లా కలెక్టర్ మన చౌదరి ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, డిఇఓ విజయకుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, ఇంచార్జ్ డిఆర్డిఓ పిడి కాంతమ్మ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గౌరి డాక్టర్ ఉమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

















# కలెక్టరేట్ లో ఆకట్టుకున్న “స్వాతంత్ర” సాంస్కృతిక కార్యక్రమాలు

**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 15, (తెలంగాణ దిశ):** జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అబ్బుర పరిచాయి. విద్యాశాఖ ఆధ్వర్యంలో బిసి వెల్ఫేర్, కీసర, జెడ్ పిహెచ్ఎస్ మేడిపల్లి, ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్, మేడిపల్లి, ఎస్సీ వెల్ఫేర్, ఉప్పల్, సెరినిటీ స్కూల్, నాగారం వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. ఉత్తమ నృత్య ప్రదర్శనలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు చేతుల మీదుగా మెమెంటోలను అందించి, చిన్నారులను అభినందించారు.

# సర్కార్ దవాఖానాలో ఐఏఎస్ సతీమణి ప్రసవం



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 15, (తెలంగాణ దిశ):** సర్కార్ దబాఖానాలో ఐఏఎస్ సతీమణి పురుడు పోసుకున్న సంఘటన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి. రాహుల్ సతీమణి మనీషా రాహుల్ నిండు గర్భిణి. గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో ఆమెను హుటా హుటిన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ఫ్రీ డెలివరీ అవుతుందేమోనని వేచి చూశారు. కానీ అలా జరగకపోవడంతో ఆపరేషన్ చేయడంతో శుక్రవారం 3.16 నిమిషాలకు పండంటి మగ బిడ్డకు ఆమె జన్మనిచ్చింది. పిఓ రాహుల్ తండ్రి అయ్యారు.

తల్లి, బిడ్డ క్షేమంగా ఉండటంతో అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒక ఐఏఎస్ ఆఫీసర్ అయినప్ప టికీ బి. రాహుల్ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకు ఒడా ప్రభుత్వ ఆసుపత్రిలో తన సతీమణికి ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకున్నందుకు సర్వత్ర ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ దవాఖానాలపై నమ్మకం కలిగేందుకు ఇటువం టి చర్యలు ఉపక్రమిస్తాయని పలువురు చర్చిం చుకుంటున్నారు

### పంద్రాగస్టు నాడే పండంటి బిడ్డకు పీఓ తండ్రి

ఆగస్టు15 తెల్లవారుజామున, అందులోనూ శుక్రవారం, స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఐటిడిఏ పిఓ పండంటి మగ బిడ్డకు తండ్రి అయ్యారు. పిఓ రాహుల్ అంటేనే ప్రతి విషయంలో ఒక స్పెషల్ ఉంటుంది. పేరు బలమో ఏమో కానీ అన్ని అంశాల్లో కూడా పిఓది ప్రత్యేక శైలి. భద్రాచలం ఐటిడిఏ పిఓగా ఏడాది పాలనను విజయవంతంగా పూర్తిచేశారు. విద్యలో తనదైన శైలిలోమార్పు చూపించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ఫీవో రాహుల్ సృష్టి ట్రైబల్ మ్యూజియం అద్దం పడుతోంది. వారి సతీమణి మనిషా కూడా ప్రభుత్వ ఉపాధ్యాయురాలే. వీరిది ప్రేమ వివాహం. పిఓ సతీమణి చక్కని పెయింటర్ కూడా. వీరిద్దరిది అన్యోన్య దాంపత్యం. చూడ ముచ్చటైన ఈ జంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకోవడాన్ని పలువురు ప్రశంసించారు.



# స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వానికి భారతదేశం ప్రతీక





## మహిళా కాంగ్రెస్ మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత

**గుండ్ల పోచంపల్లి, ఆగస్టు 15, (తెలంగాణ దిశ) :** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని బసురగాడి గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ సబ్ ఇన్ స్పెక్టర్ జి. సురేష్ జాతీయ జెండాను ఎగరవేశారు. మహిళా కాంగ్రెస్ మేడ్చల్ ఏబ్లాక్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వానికి భారతదేశం ప్రతీక అని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ తత్వం, దీనిని కాపాడుకోవడమే భారతీయులుగా మన కర్తవ్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజకుమారి సుధాకర్, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ శిల్పా, మాజీ వార్డు సభ్యులు ఐలయ్య, విజయకుమార్, బిక్షపతి, భాస్కర్, టి. కుమార్, జి. కుమార్, అనిల్, కె. అనిల్పి. సునీల్, తరుణ్, వంశీ, లక్ష్మి, టి. లక్ష్మి, పుష్ప, గ్రామ పెద్దలు, మహిళలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## కన్నడనాట అత్యాచార కాండ !

ధర్మస్థలి....ప్రజ్వల్ రేవణ్ణ ఈ రెండు పేర్లు దేశానికి ఇప్పుడు బాగా తెలిసి పోయాయి. ముఖ్యంగా కర్నాటక ప్రజల నోళ్లల్లో నిత్యం నానుతున్న పేర్లుగా చెప్పుకోవాలి. రెండూ ఒకే తరహా కేసులుగా చూడొచ్చు. ధ్మస్థలిలో అమ్మాయిలపై అత్యాచారం చేసి చంపేస్తున్నారని, అదృశ్యం అయిన కేసుల్లో ఇప్పటికీ ఆచూకీ దక్కలేదని గుర్తించారు. అనేకమంది అమ్మాయిల మరణాలు ఇప్పటికీ మిస్టరీగానే ఉన్నాయి. ఒకరిద్దరు మాత్రమే ఫిర్యాదు చేశారు. వాటిపై చర్యలు తీసుకోలేదు. ఈ విషయంలో నాటి బిజెపి ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా సీరియస్‌గా లేవు. అందుకే ప్రజల్లో ఉన్న సీరియస్ నెస్ ఇక్కడ కానరావడం లేదు. అందుకే దర్యాప్తు నత్తనడకన సాగిస్తున్నారు. సిట్‌ను వేసినా పెద్దగా ఉపయోగం లేదన్న చర్చ కూడా మొదలయ్యింది. ధర్మస్థలి వ్యవహారంలో పెద్ద తలకాయలు ఉన్నాయని, మాఫియా ఉందని అంటున్నారు. బాగా పలుకుబడి ఉన్న వ్యక్తుల ప్రమేయం ఉండడంతోనే అసలు నిజాలు బయటకు రావడం లేదని తెలుస్తోంది. అయితే ఈ కుంభస్థలం ఎప్పుడో బద్దలు కాక తప్పదు. మాజీ సానిటేషన్ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదుతో కొంత కదలిక వచ్చినా, పాలకుల్లో ఏ మాత్రం చిత్తశుద్ధి లోపించినా దర్యాప్తు ముందుకు సాగదు. ఇకపోతే ప్రజ్వల్ రేవణ్ణ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఓ మాజీ ప్రధాని దేవగౌడ కుమారుడిగా, ఎంపిగా సాగించినా అత్యాచారకాండ అంతాఇంతా కాదు. దీనిపై చర్చించడం కూడా అవసరం. ఇలాంటి దగుల్బాజీల పాపం పండి జైలు శిక్ష పడింది. లేకపోతే మరింతగా విర్రవీగేవారు. ఎన్‌డిఎ కూటమి పార్టీ జెడిఎస్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక దాడి కేసులు నమోదైనప్పుడు కనీసమాత్రంగా కూడా నేతలు స్పందించలేదు. ప్రజల్వల్ తీర్పును స్వాగతించలేదు. న్యాయస్థానం శిక్ష విధించాక కూడా మోడీ నుంచి కాని, బిజెపి నుంచికాని ఎలాంటి స్పందన లేదంటే మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారికి మద్దతిచ్చినట్లుగా భావించాలి. ప్రజ్వల్‌పై ఒక కేసులోనే శిక్ష పడింది. మరిన్ని కేసులు విచారణలో ఉన్నాయి. వాటిలోనూ బాధితులకు న్యాయం జరిగేలా, నిందితునికి శిక్ష పడేలా అన్ని వ్యవస్థలూ పని చేయాలి. రాజకీయ పలుకుబడి, డబ్బు ఉన్న ప్రజ్వల్ పైకోర్టులను ఆశ్రయించే అవకాశం లేకపోలేదు. తప్పించుకోకుండా పోలీసులు, బాధితులు అప్రమత్తంగా ఉండాలి. ఇకపోతే కేసు వివరాల్లోకి వెళితే..ప్రజ్వల్ రేవణ్ణ నిజంగానే ఓ దుర్మార్గుడు. ఎందరో మహిళల మానాలను దోచుకున్న దుండగుడు. అతనికి జీవితఖైదు విధించడం సరైనదే. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరాలి. ఇకపోతే రేవణ్ణ కేసులు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారం జరిపిన కేసులో అభియోగాలు రుజువు కావడంతో మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్‌ను దోషిగా నిర్ధారించిన కోర్టు, యావజ్జీవంతోపాటు 11.35 లక్షల రూపాయలు జరిమానా విధించి, దానిలో 11 లక్షలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. మహిళలను కట్టుబానిసలుగా, వారిని సెక్స్ వర్కర్లుగా చూస్తున్న ప్రస్తుత సమయంలో న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు మహిళలకు ఆశాకిరణం. రోజురోజుకు స్త్రీలపై అఘాయిత్యాల పరంపర కొనసాగుతున్న వేళ మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపిందనే చెప్పాలి. ప్రజ్వల్‌పై మూడు లైంగిక దాడి కేసులు, ఒక లైంగిక వేధింపుల కేసు నమోదుకాగా మొదటి కేసులోనే శిక్ష పడింది. మిగతా కేసులు విచారణలో ఉన్నాయి. మైసూర్ ఆర్‌కె నగర్‌కు చెందిన ఒక మహిళ తనపై ఫాంహౌస్‌లో ప్రజ్వల్ పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేయడంతో తొలికేసు నమోదైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో రెండవ తడవ హసన్ నియోజకవర్గం నుంచి ప్రజ్వల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు. పోలింగ్ ముగిశాక కేసు నమోదు కావడంతో జర్మనీకి పారిపోయాడు. ప్రత్యేక దర్యాప్తు బృందం అతన్ని స్వదేశానికి రప్పించి గతేడాది మే 31న అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ ఖైదీగా ప్రజ్వల్ జైలు ఊచలు లెక్కిస్తున్నాడు. కేసు దర్యాప్తు సమయంలో సిట్ కనుగొన్న విషయాలు విస్తుగొల్పేలా ఉన్నాయి. ప్రజ్వల్ రేవణ్ణ ప్రజాప్రతినిధిగా సమస్యలపై తన దగ్గరకొచ్చే మహిళలపై లైంగికదాడికి ఒడిగట్టాడు. బెదిరించో బలవంతంగానో లోబరుచుకునో లైంగిక దాడులకు బరితెగించాడు. అత్యాచారం చేసిన ప్రతిసారీ తన ఐ-ఫోన్‌లో ఆ దృశ్యాలను తానే రికార్డు చేసుకున్నాడు. అటువంటి రెండు వేలకు పైచిలుకు వీడియోలను దర్యాప్తు సందర్భంగా ప్రజ్వల్ ఫోన్‌లో కనుగొన్నారు. అవి మార్ఫింగ్ వీడియోలుగా, రాజకీయ కుట్రగా ప్రజ్వల్ బుకాయించి,తప్పించుకోచూశాడు. అయితే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీడియోలను విదేశాలకు పంపి, ఫోరెన్సిక్ పరీక్షలు చేయించి నిజమైనవేనని నిర్ధారించారు. కేవలం 14 మాసాల్లోనే కేసు ఛేదించడం వెనుక దర్యాప్తు అధికారుల కృషి, కోర్టులో వాదనల సందర్భంగా ప్రాసిక్యూషన్ కనబరిచిన చాకచక్యం అభినందించాల్సిందే. ఇవన్నీ కలిసి ప్రజ్వల్‌ను బోనులో దోషిగా నిలబెట్టాయి. అన్నింటికీ మించినది న్యాయం కోసం, దోషికి శిక్ష పడాలని బాధితురాలు కనబర్చిన పట్టుదల మహిళాలోకానికి స్ఫూర్తినిస్తుంది. ప్రజ్వల్ రేవణ్ణ సాదాసీదా యువకుడు కాదు. కర్ణాటక రాజకీయాలను శాసిస్తున్న కుటుంబానికి చెందిన మాజీ ఎంపి. ఆయన తాత దేవెగౌడ మాజీ ప్రధాని, పినతండ్రి కుమార స్వామి కేంద్ర మంత్రి, తండ్రి మాజీ రాష్ట్ర మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌ఎ హెచ్‌డి రేవణ్ణ, తల్లి భవానీ గతంలో కార్పొరేటర్, సోదరుడు సూరజ్ ఎంఎల్‌ఎ. ఇంతమంది రాజకీయ కుటుంబంలో ఉన్న ప్రజల్వల్ తనకు తిరుగులేదని భావించాడు. అత్యాచార బాధితురాలిని అపహరించిన ప్రజ్వల్ తల్లి భవానీపైనా కేసు , ప్రజ్వల్ తండ్రి హెచ్‌డి రేవణ్ణపై కూడా లైంగిక వేధింపుల ఆరోపణల కేసు నమోదయ్యాయంటే బాధితులను ప్రజ్వల్ కుటుంబం తమ రాజకీయ పలుకుబడితో ఏ స్థాయిలో భయభ్రాంతులకు గురి చేసిందో తెలుస్తుంది. అయితే పాపం పండింది. ప్రజ్వలు ఎంతగా మొత్తుకున్నా సాక్ష్యాలు బలంగా ఉన్నాయి. అత్యాచారాలు చేసి పైశాచికానందం పొంది, వాటిని సెల్ ఫోన్లలో వీడియోలు తీసి మురిసి పోయిన ప్రజ్వల్ లాంటి వారికి జీవిత ఖైదు సరిపోదు. అలాగే ధర్మస్థలిపైనా నిజాయితీగా విచారణ జరగాలి. అప్పుడే ప్రజల్లో భరోసా వస్తుంది. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దని చాటుకోవడానికి ఇదో మంచి అవకాశం. రాజ్యాంగం పుస్తకాన్నిపట్టుకు తిరుగుతున్న రాహుల్ ఈ విషయంలో తమ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ధర్మస్థలి విషయంలోనూ నిగ్గు తేలేలా చేస్తే మంచిది.

# “పది” లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు పురస్కారాలు

- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలల్లో వసతుల కల్పన
- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి





**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 15, (తెలంగాణ దిశ)** :జిల్లాలో 2024-25 సంవత్సరంలో పదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఒక్కొక్కరి రూ. 10 వేల చొప్పున చెక్కులను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అందజేశారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లాలో గత సంవత్సరం పదవ తరగతిలో అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇందులో భాగంగా జానం సోనీ, (579 మార్కులు), చీకటి త్రివేణి (572 మార్కులు), జెడ్పీహెచ్ఎస్, బాలికలు, మూసాపేట, కూకట్ పల్లి మండలం, కుర్మ రాజ్ కుమార్, (563 మార్కులు), సూరారం కాలనీ, కుత్బుల్లాపూర్, మండలం శీలంశెట్టి ఎస్ విఎస్ఎస్ సాయి విగ్నేష్ (561 మార్కులు), మల్కాజిగిరిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున మొత్తం రూ. 40 వేల విలువ గల చెక్కులను డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలసి జిల్లా కలెక్టర్ అందజేశారు. భవిష్యత్ లో మరింత శ్రమించి ఉన్నత చదువులు చదువుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు.

# ఐటీడీఏ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 15, (తెలంగాణ దిశ)** :భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం ఆవరణలోని 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఐటిడిఎఫ్ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకు ముందు యూనిట్ అధికారుల సమక్షంలోని పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జాతీయ పతాకాన్ని అధికారులకు, ఇతర ప్రభుత్వ శాఖ ఉద్యోగులకు, విద్యార్థినీ విద్యార్థులకు 79వ భారత స్వాతంత్ర్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రతకు సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి అసువులు బాసిన మన జాతిపిత మహాత్మా గాంధీ, పండిత జవహరాల్ లాల్ నెహ్రూ లాంటి మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాధించామని అన్నారు. అంతే కాకుండా భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని దేశ భక్తులందరికీ అలాగే స్వేచ్ఛకై తిరుగుబాటు చేసిన త్యాగం ధనులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటి వారు మనకి ఆదర్శప్రాయంగా ఉన్నారని మహనీయుల ఆశయాలు త్యాగాల స్ఫూర్తితో ప్రపంచ దేశాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని వేద సంవత్సరాల చారిత్రక వైభవంతో భిన్నత్వంలో ఏకత్వానికి ప్రత్యేకంగా నిలిచి సామరస్య సాహసమే మౌలిక లక్షణాలతో పయనిస్తున్న మన దేశ చరిత్రలో ఇది ఒక మైలురాయి అని అన్నారు.

# ప్రజలు నరకం చూస్తున్నారు...ఈటెల

- వినాయక చవితిలోపు ఫ్లైఓవర్ కింద ఉన్న రోడ్లను సిద్ధం చేస్తాం..
- ఉప్పల్ - ఘట్కేసర్ రోడ్డు పరిశీలన





**ఉప్పల్, ఆగస్టు 15, (తెలంగాణ దిశ)** :ఉప్పల్ చౌరస్తా నుంచి పీర్జాదిగూడ మీదుగా రింగ్ రోడ్డు వరకు ఈ రూట్ లో ప్రజలు వెళ్లాలంటే నరకం చూస్తున్నారని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఇతర పార్టీ నేతలతో కలిసి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, నేషనల్ హైవే అథారిటీ ఆధ్వర్యంలో ఫ్లై ఓవర్ నిర్మాణానికి వందల కోట్లు మంజూరు చేస్తే కాంట్రాక్టర్ దివాలా తీసి సతాయిస్తున్నాడన్నారు. కొన్ని రోజులు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య వల్ల, బిటి రోడ్ ఫార్మేషన్ కాకపోవడం వల్ల, బిల్డింగులకు కంపెన్సేషన్ రాకపోవడం వల్ల ఇలా ఈ రోడ్డుకు ఉన్నంత గ్రహణం దేనికి లేదన్నారు. కొన్ని రోజులు కాంట్రాక్టర్, అధికారులు, కొంతమంది వ్యక్తులు కోర్టుకు వెళ్లి సతాయించారని అన్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.బైక్ లపై వెళ్లే వారికి నడుములు పోతున్నాతెలియని, గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతుందన్నారు. వర్షం పడితే రోడ్లు చెరువు లాగా మారిపోతుందని, రోడ్డు వేయకపోవడం వల్ల షాపుల్లో మట్టి పేరుకు పోతుందని అన్నారు. తాను న మంత్రి నితిన్ గట్కారికి చెప్తే వారు ఫ్లై ఓవర్ కు ఇరువైపులా రోడ్ల నిర్మాణానికి డబ్బులు మంజూరు చేస్తానని చెప్పారని అన్నారు. వినాయక చవితి లోపు ఫ్లైఓవర్ కింద ఉన్న రోడ్లను సిద్ధం చేసేందుకు రోడ్డును పర్యవేక్షించినట్లు ఆయన తెలిపారు.

# కుత్బుల్లాపూర్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలను ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సమర యోధుల పోరాట ఫలితంగా బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం సాధించామని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకుని.. భరత జాతి విముక్తి పొందిన చరిత్రాత్మకమైన రోజు అని స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలోసీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకున్న ఫయాజ్



**కీసర, ఆగస్టు 15,(తెలంగాణ దిశ)**:విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ అదే స్ఫూర్తి, అంకిత భావంతో ప్రజలకు సేవలందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. శుక్రవారం 79వ భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ చేతుల మీదగా చర్లపల్లి కేంద్ర కారాగారంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హెడ్ వార్డర్ జగదీష్, వార్డర్ ఎండి. ఫయాజ్, రవీందర్ రెడ్డి, పవన్ కుమార్ లకు ప్రశంస పత్రాలు అందజేశారు.

# ప్రగతి నగర్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15, (తెలంగాణ దిశ)** :భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రగతి నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి తెలంగాణ రాష్ట్రకార్యదర్శి కొల్లి మాధవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోర్ సూపర్ మార్కెట్, ఎలిఫెంట్ సర్కిల్ మీదుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.ర్యాలీగా వెళుతూ జాతీయ పతాకాలను ఆవిష్కరించా రు. భారత్‌మాతాకీ జై,స్వతంత్ర ఉద్యమ అమరవీరులకు జోహార్లు.., వందే మాతరం అని నినదిస్తూ జాతీయ వాదం నిండిన గుండెలు దేశభక్తితో అంబరాన్ని అంటే సంబరం తో ఆనంద ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధ్యక్షులు నరేంద్ర చౌదరి, అసెంబ్లీ నాయకులు శేఖర్ యాదవ్, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, సీనియర్ నాయకులు డాక్టర్ రాజు, శ్రీధర్ రెడ్డి సుమన్, రవి యాదవ్ కాశీ రపన్, చక్రధర్, ప్రధాన కార్యదర్శి సాయి కిషోర్, ఉపాధ్యక్షులు నల్లమోతు నరేష్, సత్యనారాయణ, మైలారం అశోక్, కార్యదర్శులు విత్తనాల ఫణిసతీష్, లక్ష్మి, అర్జున్, మోర్చా నాయకులు వేణుమాధవ్, మోక్ష శ్రీ, అనిరుద్ర, భారతి జైన్, రాహుల్, రామయ్య వేణు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వాసుల కష్టాలు తీరబోతున్నాయి

**హైదరాబాద్,,తెలంగాణ దిశ :** విశ్వనగరం హైదరాబాద్‌లో అతిపెద్ద సమస్య ట్రాఫిక్.. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో నగర వాసులు నరకం అనుభవిస్తున్నారు. చిన్నపాటి వర్షం పడినా కిలో మీటర్లకొద్దీ ట్రాఫిక్ నిలిచిపోతోంది. గంటలకొద్ది రోడ్లపైనే ఉండాల్సిన పరిస్థితి. ఈ సమస్య పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వాలు ఫ్లై ఓవర్లు నిర్మిస్తున్నాయి. మెట్రో విస్తరణకు కూడా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. కానీ సమస్యకు శాశ్వత పరిష్కారం కావడం లేదు. ఈ క్రమంలో తాజాగా కేబీఆర్ పార్కు చుట్టూ ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మాణం చేపట్టాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) సన్నాహాలు చేస్తోంది. అయితే, ఈ ప్రాజెక్టులు పార్కు ఈకో సెన్సిటివ్ జోన్ (ఈఎస్‌జెడ్)పై ప్రభావం చూపే అవకాశం, చెట్ల తొలగింపు అంశంపై జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు సరికొత్త డిజైన్లతో పనులు చేపట్టేందుకు జీహెచ్ఎంసీ సిద్ధమవుతోంది.కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు కూడళ్ల వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు పైవంతెనలు, అండర్ పాస్‌ల నిర్మాణం జరగనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం 307 ఆస్తుల సేకరణ అవసరమని, ఈ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఈ అభివృద్ధి పనులు నగరంలో రవాణా సౌలభ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఉన్నప్పటికీ, పర్యావరణ ప్రభావంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం రూపొందించిన వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం(ఎస్ఆర్‌డీపీ) డిజైన్లు ఈఎస్‌జెడ్‌ను దెబ్బతీసే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త డిజైన్లను రూపొందించింది.కొత్త డిజైన్ల ప్రకారం, పైవంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణం కోసం 1,942 చెట్లను తొలగించాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ చెట్లలో సగం వృక్షాలను వేరే ప్రాంతాల్లో తిరిగి నాటే ప్రణాళిక ఉన్నట్లు ముఖ్య ఇంజినీరు భాస్కర్‌రెడ్డి తెలిపారు. అయినప్పటికీ, ఈ పెద్ద ఎత్తున చెట్ల తొలగింపు కేబీఆర్ పార్కు యొక్క జీవవైవిధ్యంపై, స్థానిక వాతావరణంపై గణనీయమైన ప్రభావం చూపవచ్చనే ఆందోళనలు ఉన్నాయి. పార్కు చుట్టూ ఉన్న ఈఎస్‌జెడ్ హైదరాబాద్‌లో పర్యావరణ సమతులతకు కీలకమైన ప్రాంతంగా ఉంది. చెట్ల తొలగింపు, నిర్మాణ పనుల వల్ల గాలి కాలుష్యం, ఉష్ణోగ్రత పెరుగుదల వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.కంటోన్‌మెంట్ నియోజకవర్గంలో ఏఓసీ (ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్) రోడ్లు తరచూ రక్షణ శాఖ మూసివేస్తోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు 6 కి.మీ. పొడవైన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ఈ కారిడార్ పూర్తయితే, మల్కాజ్‌గిరి సికింద్రాబాద్ మధ్య రాకపోకలు ఏఓసీ రోడ్లపై ఆధారపడకుండా సాగనున్నాయి. మొత్తంగా ఈ ప్రాజెక్టులు ట్రాఫిక్ సమస్యను చాలా వరకు పరిష్కరిస్తాయని అంచనా. అయితే నిర్మాణం పూర్తయ్యే వరకూ సమస్య మరింత ఇబ్బందిగా మారుతుంది.

# గుట్టు చప్పుడు కాకుండా అక్రమ సరోగసీ రాకెట్

- బట్టబయలు చేసిన పేట్ బషీరాబాద్ పోలీసులు
- పేద, ఆర్థిక ఇబ్బందులు కలిగిన మహిళలే టార్గెట్
- సంతానోత్పత్తి లేని ధనవంతులే లక్ష్యంగా అక్రమార్జన...












**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15, (తెలంగాణ దిశ)** :పేదరికం, ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకుని పిల్లలు లేని, ధనవంతులనే లక్ష్యంగా చేసుకొని సులువుగా అక్రమార్జన కోసం సొంత ఇంట్లో అక్రమ అద్దె గర్భాల (సరోగసి) దందాకు ఓ ముఠా తెరలేపింది. సృష్టి ఫెర్టిలిటీ కేంద్రం చేసిన వ్యవహారం మర్చిపోక ముందే కుత్బుల్లాపూర్ లో పేట్ బషీరాబాద్ పిఎస్ పరిధిలో సాయిబాబా నగర్ మరో ఘటన చోటు చేసుకోవడంతో స్థానికంగా చర్చనీయాంశమైంది. గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న అక్రమ సరోగసి వ్యాపారంపై సమాచారంఅందుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు దాడి చేసి రాకెట్ గుట్టును రట్టు చేశారు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి, మేడ్చల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సి. ఉమాగౌరీతో కలిసి శుక్రవారం వివరాలు వెల్లడించారు. సాయిబాబా నగర్ లోని ఓ ఇంట్లో అక్రమ వాణిజ్య సరోగసి కేంద్రాన్ని తల్లి కొడుకులు కలిసి కొంతమంది మహిళలతో నిర్వహిస్తున్నారు. దీనిలో ప్రధాన నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిలకలూరి పేటకు చెందిన నర్రెద్దుల లక్ష్మీరెడ్డి, కొడుకు నర్రెద్దుల నరేందర్ రెడ్డితో కలిపి మరో ఆరుగురు సరోగేట్ తల్లులైన కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాకు చెందిన గోల్కొండ సాయి లీల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రంప చోడవడానికి చెందిన మాలగల్ల వెంకటలక్ష్మి, సదల సత్యవతి, అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన పి. సునీత, విజయనగరం జిల్లాకు చెందిన పంటడ అపర్ణ, జె. రమణమ్మలతో కలిపి మొత్తం 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా పలు ఫెర్టిలిటీ క్లినిక్లతో కలిసి చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు జరిపారని డిసిపి తెలిపారు. సరోగేట్ తల్లి నుంచి సరోగేట్ తల్లుల సరఫరా ప్రధాన నిందితురాలు లక్ష్మీరెడ్డి గతంలో అండం దాత, సరోగేట్ తల్లిగా వ్యవహరించింది. ఈ నేపథ్యంలో క్రమేనా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళలను లక్ష్యంగా తీసుకొని, వారిని దాతలు, సరోగేట్ తల్లులుగా మార్చేందుకు పూనుకుంది. వారిని పలు ఫెర్టిలిటీ క్లినిక్ లకు పంపించి ఇరువైపుల నుంచి అవసరాన్ని, స్థాయిని బట్టి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసేదని వారు తెలిపారు. దీనికి జేఎన్టీయూలో కెమికల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన ఆమె కుమారుడు నరేందర్ రెడ్డి అక్రమ సరోగసి కేంద్రం నడిపేందుకు అండగా నిలిచాడు. లక్ష్మీ రెడ్డి గతంలో ముంబైలో ఇదే తరహా దందాను నిర్వహించి పట్టు బడడంతో ఐపీసీ 370, జై జై యాక్ట్ 75, 81, 83 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందితురాలుగా అక్కడి పోలీసులు చేర్చారు.ప్రస్తుతం అక్రమ సరోగసి కేంద్రానికి సంబంధించి నిందితులపై సరోగసీ నియంత్రణ చట్టం 38, 39, 40, 41, అసిస్టెంట్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ చట్టం 33, 34, బిఎన్ఎస్ చట్టం 318(4), 61(2) ప్రకారం కేసులు నమోదు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించనున్నారు. నిందితుల నుంచి రూ. 6.47 లక్షల నగదు, ఒక ల్యాప్ టాప్, ప్రామిసరీ నోట్స్, నాన్-జ్యుడిషియల్ బాండ్ పేపర్లు, పెద్ద మొత్తంలో సిరంజీలు, గర్భధారణ మందులు, హార్మోన్ ఇంజెక్షన్లు, 5 స్మార్ట్ ఫోన్లు, ఒక కీప్యాడ్ ఫోన్ తో పాటు నగరంలోని మాదాపూర్ లో ఉన్న హెగ్డే, లక్స్ హాస్పిటల్స్ నుంచి సాయి లక్ష్మి, నేహా కు సంబంధించిన కేసు షీట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ రాకెట్ ను ఛేదించడానికి ఎస్ఓటి మేడ్చల్ అదనపు డిసిపి ఎ. విశ్వ ప్రసాద్ నాయకత్వంలో పేట్-బషీరాబాద్ ఏసీబీ ఎసి. బాలగంగి పర్యవేక్షణలో పేట్ బషీరాబాద్ పిఎస్ కి చెందిన పోలీసు బృందం, మేడ్చల్ ఎస్ఓటి బృందం దాడి చేసి, మేడ్చల్ మల్కాజిరి జిల్లా వైద్యాధికారి సి. ఉమా గౌరి సహాయంతో నిందితులను పట్టుకున్నారు.

### రష్యా నుంచి మీరూ కొంటున్నారుగా..

# నీళ్లు నమిలిన ట్రంప్!

వాషింగ్టన్: రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అదే సమయంలో తమ దేశం రష్యా నుంచి చేస్తున్న దిగుమతులపై మాత్రం ఆశ్చర్యకరమైన సమాధానం ఇచ్చారు. రష్యా నుంచి అమెరికా కూడా యురేనియం, ఎరువులు వంటివి కొనుగోలు చేస్తోందన్న భారత వాదనపై స్పందిస్తూ, "ఆ విషయం గురించి నాకు ఏమీ తెలియదు. దానిపై నేను ఒకసారి చెక్ చేయాలి" అని బదులిచ్చారు. ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని, లేదంటే భారత ఉత్పత్తులపై భారీగా టారిఫ్‌లు (సుంకాలు) పెంచుతామని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. "రాబోయే 24 గంటల్లోనే ఈ నిర్ణయం తీసుకోవచ్చు" అని ఆయన వ్యాఖ్యానించడం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచింది. రష్యా యుద్ధానికి భారత్ పరోక్షంగా నిధులు సమకూరుస్తోందని ఆయన ఆరోపించారు. అయితే, ట్రంప్ హెచ్చరికలపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. అమెరికా, ఐరోపా దేశాల ద్వంద్వ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టింది. ఒకవైపు భారత్‌ను విమర్శిస్తూనే, మరోవైపు అమెరికా స్వయంగా రష్యా నుంచి యురేనియం హెక్సాఫ్లోరైడ్, పల్లాడియం, ఎరువులు, రసాయనాలు వంటి కీలక ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోందని భారత్ ఎత్తి చూపింది. ఈ నేపథ్యంలోనే ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ పైవిధంగా స్పందించారు. తమ దేశ జాతీయ ప్రయోజనాలు, ఆర్థిక భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఉక్రెయిన్ సంక్షోభం తర్వాత పాశ్చాత్య దేశాలు విధించిన ఆంక్షల కారణంగానే తాము రష్యా నుంచి చమురు కొనాల్సి వస్తోందని గుర్తు చేసింది. ప్రపంచ ఇంధన మార్కెట్లను స్థిరీకరించేందుకు తొలుత అమెరికాయే తమను ప్రోత్సహించిందని కూడా భారత్ వాదించింది. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణల నడుమ ట్రంప్ వ్యాఖ్యలు వాణిజ్యం, ఇంధన భద్రత, భౌగోళిక రాజకీయాల మధ్య ఉన్న సంక్లిష్టతను మరోసారి వెలుగులోకి తెచ్చాయి.

# అడవిలో అమ్మయింది.. జెట్టీనే దిక్కయింది







**భద్రాచలం, ఆగస్టు 15, (తెలంగాణ దిశ) :** శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశం ఓ పక్కన దూసుకెళ్తోంది. ఈ పరిస్థితుల్లోనూ మారుమూల అటవీ గ్రామాలకు రోడ్లు లేక నిత్యం ఆదివాసీలు నరకయాతన పడుతున్నారు. ఇలాంటి ఓ కీకారణ్య గ్రామానికి చెందిన గర్భిణి రోడ్డే లేని ఆ గ్రామంలో ప్రసవ వేదన పడింది.. అడవి తల్లి సాక్షి గా అడవిలోనే నరక యాతన పడుతూ ఆడపిల్లను ప్రసవించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఈ దయనీయ ఘటన చోటు చేసుకుంది. మండల పరిధిలోని వీరాపురం గ్రామానికి చెందిన గర్భిణీ పోడియం ఇరమమ్మకు గురువారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో ప్రసవ నొప్పులు వచ్చాయి. చేసేదేమీ లేక ఆమె కుటుంబ సభ్యులు గ్రామాల్లోని ఆశ కార్యకర్త గంగమ్మ సాయంతో జెట్టి లో రోడ్డు సౌకర్యం ఉన్న కుదునూరుకు ఆ చీకటి అడవుల్లోనే అద్వాన బురద దారిలో నరకయాతన పడుతూ మోసుకొచ్చారు. వీరాపురం గ్రామం నుంచి మూడు కిలోమీటర్ల మేర కటిక చీకటి.. దట్టమైన అడవిలో గర్భిణీ ను జెట్టీ లో నానా యాతన పడుతూ మోసుకొచ్చారు. బురదలో జెట్టి నిమోయలేక ఒకసారి గర్భిణీ తో సహా కింద పడిపోయారు. అనంతరం అడవిలోనే ఇరమమ్మ ఆడపిల్లను ప్రసవించింది. అక్కడే అందుబాటులో ఉన్న ఆశ కార్యకర్త గంగమ్మ తనకు వచ్చిన వైద్యం తో బొడ్డు పేగును కత్తిరించింది. తిరిగి జెట్టీ లోనే మోసుకొచ్చారు. అప్పటికే కుదునూరు శివారు తాలిపేరు కాల్వ వరకు పైలెట్ మురళీ, ఈఎంటీ రాధా 108 వాహనం లో అక్కడికి చేరుకున్నారు. తల్లీ, బిడ్డను కుటుంబ సబ్యులు అంబులెన్స్ వద్దకు చేర్చారు. ఈఎంటీ ప్రాథమిక చికిత్సలు చేసి సత్యనారాయణపురం పీహెచ్ సీ కు చేర్చారు. తల్లీ.. బిడ్డలకు వైద్యులు వైద్యం అందించారు.. తల్లీ.. బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కాగా దశాబ్దాలుగా తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం విఫలమయితోందని ఆదివాసీలు ఆక్షేపించారు. కుదునూరు నుంచి వీరాపురానికి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ అటవీ అనుమతులు లేని కారణంగా రోడ్డు పనులు నిలిచిపోయాయి. ఇప్పటికైనా తమ గ్రామానికి రహదారి నిర్మాణాన్ని చేపట్టాలని ఆదివాసీలు కోరుతున్నారు.

### అట్టహాసంగా విజయ హైస్కూల్ లో

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






**కాప్రా, ఆగస్టు 15, (తెలంగాణ దిశ)** :కాప్రా ఆదిత్య నగర్ లోని విజయ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కోశాధికారి కొప్పునూరు ప్రవీణ్ కుమార్ పతాకావిష్కరణ గావించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ప్రేక్షకులను అలరించాయి. ఎన్ సిసి, ఎయిర్వింగ్, ఆర్మీవింగ్ కవాతు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. దేశ నాయకులను స్మరిస్తూ చేసిన నాటక ప్రదర్శనలు, నృత్యాలు, చక్కని త్రిభాషా ఉపన్యాసాలతో విద్యార్థుల ప్రసంగాలు సభికులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కొప్పునూరు బసప్ప మాట్లాడుతూ స్వాతంత్ర్యం యొక్క ప్రాముఖ్యతను, సమ సమాజ స్థాపన కోసం పౌరుల బాధ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాపకురాలు కొప్పునూరు విజయ లక్ష్మి, ముఖ్య అతిథి కొప్పునూరు ప్రవీణ్ కుమార్, కరెస్పాండెంట్ కొప్పునూరు రాజేశ్వర్, డైరెక్టర్ కొప్పునూరు వీణ, ప్రిన్సిపల్ దేవినేని వెంగబాబు, ప్రధానోపాధ్యాయురాలు అద్దంకి పద్మావతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### శిల్పారామంలో ఆకట్టుకున్న

# "స్వాతంత్ర" సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి, ఆగస్టు 08, (తెలంగాణ దిశ) :** మాదాపూర్ లోని శిల్పారామంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ జి. కిషన్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బెంగళూరు నుండి విచ్చేసిన భరత నాట్య గురువులు మిథున్ శ్యామ్ శిష్య బృందం భక్తి స్మిత, ధర్షితాశ్రీ, హర్షిత రెడ్డి, జ్యోత్స్న, ప్రగతి, సహస్ర సౌమ్య, సాక్షి అశోక్ లు పుష్పాంజలి, గణేశా స్తుతి, ఆనంద నర్తన, వర్ణం, అమ్మ ఆనంద దయాని, తిల్లాన అంశాలను ప్రదర్శించారు. గోపిక, శివగంగ, మనీష, మేఘ విజయం, శ్రీలక్ష్మి బృందం మోహినియాట్టంలో చొల్లికెట్టు, పదం, తిల్లాన, దేశభక్తి గీతాలపై ప్రదర్శించి మెప్పించారు.

### న్యూ శ్రీనివాస్ నగర్ కాలనీ

# నూతన కమిటీ ఎన్నిక





**ఏఎస్ రావునగర్, ఆగస్టు 15, (తెలంగాణ దిశ)** :ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ న్యూ శ్రీనివాస్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ నూతన కమిటీ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులుగా సుబేదార్ సయ్యద్ రహమతుల్లా, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా హుస్సేన్ జానీ షేక్, ఉపాధ్యక్షులుగా విజేందర్ పటేల్, విజయలక్ష్మి, సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులుగా శేఖర్, మహాలక్ష్మి, మిన్నారావు, నాగ మల్లేశ్వరరావు, సిహెచ్. శ్రీను, జి.ఆనంద్, సలహాదారులు సింగం నరసింహ, తారకేశ్వరరావు, ఆనందరావు, ఎన్. పాండు ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీకి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, కాంగ్రెస్ డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుంకు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు అల్లూరయ్య, పాకాల రాజన్న, ఓబిసి రాష్ట్ర కన్వీనర్ పాతకోటి రామలింగం సింగం కిరణ్ లకు కాలనీ వాసులు శుభాకాంక్షలు తెలపడంతో పాటు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు సుబేదార్ సయ్యద్ రహమతుల్లా, ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ న్యూ శ్రీనివాస్ నగర్ కాలనీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని అన్నారు. కాలనీలోని ప్రతి ఒక్కరినీ కలుపుకుపోతూ సమస్యలను పరిష్కారిస్తామని తెలిపారు. కాప్రా జమ్మిగడ్డ ఇతర కాలనీలకుఆదర్శంగా నిలిచేలా న్యూ శ్రీనివాస్‌నగర్ కాలనీని తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఇందుకు కాలనీలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తమ ఎన్నికకు సహకరించిన కాలనీ వాసులందరికీ ఈ సందర్భంగా నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

# వ్యవసాయ మార్కెట్ యార్డులో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 15, (తెలంగాణ దిశ)** :భద్రాచలంలోని వ్యవసాయం మార్కెట్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తెల్లంసీతమ్మ, సీత, కమిటీ సభ్యులు జాతిపిత మహాత్మా గాంధీ, పండిత జవరాలు నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తెల్లం సీతమ్మ మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అసిస్టెంట్ సెక్రటరీ సిహెచ్ వెంకటలక్ష్మి, ఏఎంఎస్ శోభారాణి, డీఈవో శివ ప్రకాష్, మోబకపు నవీన్, ఎస్ డి. ఫయాజ్, గూగుల్ రవి, ఓం పోలు శ్రీనివాసులు పాల్గొన్నారు.



# ఆర్టీఓ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 15, (తెలంగాణ దిశ)** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య మహనీయులైన జాతిపిత మహాత్మా గాంధీ, పండిత జవహర్ లాల్ నెహ్రూల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మూడు రంగుల జెండాను ఎగురవేశారు. ఈ స్వాతంత్ర వేడుకకు విద్యార్థిని విద్యార్థులు ఆర్టీఓ కార్యాలయానికి చేరుకుని స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



వెంకటప్పయ్య మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగా 1947 ఆగస్టు 15 స్వాతంత్రం రావడం జరిగిందని అన్నారు. మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ లాంటి ఎంతో మంది మహనీయులు త్యాగాల ఫలితమే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని ఆయన అన్నారు. వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా యువత క్రమశిక్షణతో ఉండాలని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, ప్రతి వాహనదారుడు లైసెన్స్ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీరాంనగర్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**







**శేరిలింగంపల్లి, ఆగస్టు 08, (తెలంగాణ దిశ)** :శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ లోని శ్రీరాంనగర్ కాలనీ ఎ-బ్లాక్ మెయిన్ రోడ్డులో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ బ్రిటీష్ పాలకులను భారత దేశం నుండి తరిమి కొట్టడం వల్లే స్వేచ్ఛాయుత జీవనం గడుపుతున్నామని, మన పూర్వీకులకు మనం ఎంతగానో రుణపడి ఉన్నామని గుర్తు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమ నేతల స్ఫూర్తితో మన నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని ముందు వరుసలో నిలిపేందుకు కంకణబద్ధుల మవ్వాలని పిలుపు నిచ్చారు. స్థానిక కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ కాలనీ వాసులకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే గాంధీ కాలనీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. హమీద్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీరాంనగర్ ఎబిసి కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు, రిటైర్డ్ ఆర్మీ, పోలీస్, యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# సభ్యుల సంక్షేమమే మా ధ్యేయం: కాప్రా ప్రెస్ క్లబ్

కాప్రా, ఆగస్టు 15, (తెలంగాణ దిశ) : ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పాటు పడతామని కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహులు యాదవ్, దొమ్మాటి కిరణ్ కుమార్, కోశాధికారి యాటరాజు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని శుక్రవారం జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. కాప్రా ప్రెస్ క్లబ్ బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ కాలంలోనే సభ్యుల సహకారంతో సభ్యులకు ఇప్పటికే రూ. 15 లక్షల వ్యక్తిగత భీమా పాలసీ, ప్రతి నెల సభ్యుల ఈఎస్ఐ కింద రూ. 450 చెల్లింపులు, ప్రెస్ క్లబ్ గుర్తింపు కార్డుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా క్లబ్ సభ్యుల కుటుంబాలకు సుమారు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశామన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న పది రోజుల్లో క్లబ్ సభ్యులకు సంబంధించి ద్విచక్ర వాహన ఇన్సూరెన్స్, రైన్ కోట్, హెల్మెట్ లతోపాటు పొల్యూషన్ చెకప్ చేయించడం జరుగుతుందన్నారు. సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని లూసిడ్ డయాగ్నస్టిక్స్ సంయుక్తంగా 32 రకాల రక్త పరీక్షలను ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామని సభ్యులకు భరోసా ఇచ్చారు. ప్రతి ఉగాదికి సభ్యులకు 2016 రూపాయల నగదు పురస్కారం అందజేస్తామన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి, క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎంపల్లి పద్మా రెడ్డి, బెలిదే అశోక్, ముత్యం ముఖేష్ గౌడ్, రామచంద్ర మూర్తి, గంగి కృష్ణ కీర్తి శ్రీనివాస్, గోవింద్ కుంట ఆంజనేయులు, నరసింహ, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెరినిటి పాఠశాలల్లో అంబరాన్నంటిన స్వాతంత్ర దినోత్సవ సంబరాలు





నాగారం, ఆగస్టు 15, (తెలంగాణ దిశ): స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వానికి ప్రతీక భారతదేశం. భిన్నత్వంలో ఏకత్వం అదే మన ఔనత్యం, దీనిని కాపాడుకోవడమే భారతీయుడుగా మన కర్తవ్యమని నాగారం, రాంపల్లి సెరినిటి మోడల్ పాఠశాలల ముఖ్య కార్యదర్శి, నోముల వసంత అన్నారు. శుక్రవారం నాగా రం, రాంపల్లి సెరినిటి పాఠశాలలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ స్వాతంత్ర్య వీరుల వేషధారణలలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అదే విధంగా మేడ్చ ల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ పాంగణంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో నాగారం సెరినిటి పాఠశాల విద్యార్థుల కళా ప్రదర్శనలు ఆహుతులను ఎంతోగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల కరెస్పాండంట్ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ స్వాత ంత్ర్యం కోసం అలు పెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించు కుంటూ, వారి ఆశయాలసాధనకు మనం దరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశా ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# ఏఎస్ రావునగర్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**ఏఎస్ రావునగర్, ఆగస్టు 15, (తెలంగాణ దిశ)** :ఏఎస్ రావునగర్ రాధికా చౌరస్తాలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ మాజీ అధ్యక్షులు కొత్త అంజిరెడ్డి ఆధ్వర్యంలో జెండాఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని రెడ్డి, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, అల్లూరయ్య, పాకాల రాజు, అజీజ్, భూపాల్ రెడ్డి పెద్ది నాగరాజు, మేఘరాజు, పాతకోటి రామలింగం, ముదిగొండ లింగస్వామి, సుంకు శ్రీకాంత్ రెడ్డి, సింగం కిరణ్, తాళ్లపల్లి సందీప్ గౌడ్, భద్రగామ నర్సింహా, ప్రవీణ్ కుమార్, బాజీ బాషా, జమ్మిగడ్డ శ్రీనివాస్ సాహెబ్, మహిళా నాయకురాళ్లు భవాని, పద్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.




# కాప్రా ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఏసిపి వెంకట్ రెడ్డి




**కాప్రా, ఆగస్టు,15, (తెలంగాణ దిశ) :** ప్రపంచంలోనే భారతదేశం అభివృద్ధి బాటలో పయనిస్తూ అన్ని రంగాల్లోనూ ఉనికిని చాటుకుంటూ ప్రత్యేక గుర్తింపును పొందుతుందని రాచకొండ కమిషనరేట్ కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి అన్నారు. నాటి త్యాగధనుల ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని, వారి ఉన్నత ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముఖ్యంగా యువత సన్మార్గంలో పయనించి దేశ ప్రతిష్టను ఉన్నత శిఖరాలకు తీసుకుపోవాలని ఆయన సూచించారు. కుషాయిగూడ ఎస్ హెచ్ ఓ ఎల్. భాస్కర్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశానికి యువత వెన్నుముక అని, దేశ ప్రతిష్టను కాపాడాల్సిన గురుతర బాధ్యత యువతపై ఉందన్నారు. కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహులు యాదవ్, దొమ్మాటి కిరణ్ కుమార్,

కోశాధికారి యాటరాజు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని అన్నారు. ప్రెస్ క్లబ్ సలహాదారులు ఎంపల్లి పద్మా రెడ్డి, ముత్యం ముఖేష్ గౌడ్ కొనియాడారు.
ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కీర్తి శ్రీనివాస్, గంగి కృష్ణ, రామచంద్ర మూర్తి, ఆంజనేయులు, నరేష్, నరసింహ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో
# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



**చర్లపల్లి,ఆగస్టు 15, (తెలంగాణ దిశ):** చర్లపల్లి డివిజన్‌లోని చక్రిపురం మారుతి నగర్ ఆంజనేయ స్వామి ఆలయం వెనుక భాగం లో ఉన్న సాయి కృష్ణ నగర్ కాలనీలో శుక్రవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగి ఇల్లు దగ్ధమైంది.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లఈ ప్రమాదం జరిగిందని బాధితులు ఆరో పిస్తున్నారు. అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోలేదన్నారు. అందుకే ఈ ప్రమాదం సంభవించిదని కుటుంబ సభ్యులు మరియు కాలనీ వాసులు తెలియచేసారు. ఇప్పటికైనా గౌరవ స్థానిక ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్, విద్యుత్తు అధికారులు కాలనీ సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.



## అమ్మతనాన్ని అమ్ముకున్న
# నమ్రత

### ఫర్టిలిటీ సెంటర్లపై నమ్మకం కోల్పోయేలా చేసిన సృష్టి

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** అమ్మతనాన్ని కూడా అమ్ముకోవడమెలాగో సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చూపించారు. ఇందులో బయటపడ్డ నిజాలు ఇప్పుడు విపరీత ధోరణలును బయటపెట్టాయి. ఇలాంటి సెంటర్లు ఎన్ని ఉన్నాయో వాటి కార్యకలాపాలపైనా దృష్టి సారించాలి. సరోగసీ పేరుతో ఇతరల పిల్లలను అప్పగించి లక్షల్లో దండుకోవడమనే వ్యాపారంలో నమ్రత బాగా ఆర్జించారు. కొన్నేళ్ల క్రితమే మోసాలు బయటపడి నమ్రత లైసెన్స్ రద్దు కావడంతో ఆమె ఇతర వైద్యులను బినామీగా పెట్టుకుని వారి పేరిట లైసెన్స్ తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, కర్ణాటక, ఒడిసా, కోల్‌కతా తదితర ప్రాంతాల్లో సృష్టి ఫర్టిలిటీ- సెంటర్ శాఖలు నిర్వహిస్తున్నట్లు- పోలీసులు గుర్తించారు. ఎంతోమంది దంపతులను సరగసీకి ఒప్పించిన డాక్టర్ నమ్రత.. ఒక్కో జంట నుంచి రూ.30 నుంచి రూ.50 లక్షల వరకు దోచుకున్నట్లు- పోలీసులు గుర్తించారని తెలిసింది. అనేక కోణాల్లో విచారించిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయిస్తుండగా ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు- పోలీసులు తెలిపారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. నమ్రత ముఠాలో కీలక పాత్ర పోషించి కల్యాణి, సంతోషిలను పోలీసులు విచారిస్తున్నారు. ఇప్పటికే 15 మందిని అరెస్టు చేయగా.. మరికొందర్ని అరెస్టు చేయవచ్చని సమాచారం. ఈ క్రమంలో పోలీసుల విచారణలో సికింద్రాబాద్ సృష్టి ఫర్టిలిటీ- సెంటర్ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో ప్రధాన నిందితురాలు, ఆ కేంద్రం నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఆమెను ఐదు రోజులు కస్టడీకి తీసుకుని విచారించిన గోపాలపురం పోలీసులు... సృష్టిలో మోసాలపై కీలక విషయాలు రాబట్టినట్లు- తెలిసింది. మంగళవారం పోలీసు కస్టడీ ముగియడంతో ఆమెను మేజిస్ట్రేట్ ఎదుట హాజరపరిచి, తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోవైపు, సోమవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న బినామీ డాక్టర్ విద్యుల్లతను పోలీసులు విచారించి సృష్టిలో మోసాలపై కీలక ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఇటీవల నమ్రత రాజస్థాన్‌కు చెందిన గోపాల్ సింగ్ దంపతులను సరగసీ పేరిట నమ్మించి.. మోసగించిన విషయం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఒడిసా దంపతులకు పుట్టిన బిడ్డను రూ.90 వేలకు కొన్న నమ్రత.. ఆ బిడ్డను రాజస్థాన్ దంపతులకు రూ.35 లక్షలకు విక్రయించింది. సరగసీ పేరుతో శిశు విక్రయాలకు పాల్పడుతున్న నమ్రతకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌కు చెందిన చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాలతో సంబంధాలు ఉన్నట్లు- పోలీసుల దర్యాప్తులో వెల్లడైందని తెలిసింది. ఆ ముఠాలకు బట్టి రూ.లక్ష నుంచి 5 లక్షల వరకు చెల్లించి చిన్నారులను కొంటు-న్నట్లు- గుర్తించారు. ఆ పిల్లల్నే సరగసీ ద్వారా పుట్టినట్లు నమ్మించి పిల్లలు లేని దంపతుల నుంచి రూ.30 నుంచి 50 లక్షలు తీసుకుంటున్నట్లు తేలింది. ఈ దందాలో హర్ష, పవన్, నందిని అనే వ్యక్తులు కీలకంగా వ్యవహరించినట్లు- పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. ఈ ఒక్క కేసు ఆధారంగా మిగతా ఫర్టిలిటీ సెంటర్ల తీరును పరిశీలించాలి. వాటి కార్యకలాపాలపై దృష్టి సారించాలి.

# పోలీస్ స్టేషన్ కు చేరిన టీచర్ల రచ్చ..!

అదిలాబాద్: విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే విద్యాశాఖ వివాదాస్పదంగా మారుతుంది. జిల్లాలో విద్యాశాఖ పరిపాలన తీరుపై విద్యా వర్గాల్లో చర్చ జరుగుతుంది. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా విద్యాశాఖ పనితీరులో మార్పు రాకపోగా పరస్పరం ఫిర్యాదులతో పంచాయితీ పోలీస్ స్టేషన్ వరకు చేరుకోవడం చేరడం విద్యాశాఖకు తీరని మచ్చగా మారుతుంది.జిల్లా విద్యాశాఖ అధికారి అందులో పని చేసే మరో అధికారి తమను కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నేత పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ చట్టం కింద ఫిర్యాదు చేయడం వివాదాలకు మరింత ఆద్యం పోసింది జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ పనితీరు రెండేళ్ల నుంచి ఏదో ఒక అంశం వివాదాస్పదంగా మారడంతో విద్యార్థుల భవిష్యత్తు విద్య అమలు తీరుపై ప్రభావాన్ని చూపెడుతుం ది. గత ఏడాది విద్యా శాఖలో పనిచేసే ఉపాధ్యాయులు బిట్కాయిన్ వ్యాపారంలో చిక్కి ఐదుగురు అరెస్టు వరకు వెళ్లడం రాష్ట్రంలోని చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసింది 756 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి ఇందులో ప్రాథమిక పాఠశాలలు ప్రాథమికోన్న త ఉన్నత పాఠశాలలో తెలుగు ఇంగ్లీషు ఉర్దూ మరాఠీ మీడియం పాఠశాలలు ఉండగా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు కొందరు సదరు విధులకు హాజరు కాకుండా సంఘాల పేరుతో బయట వ్యాపారం చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. అప్పటి కలెక్టర్ ఉపాధ్యాయులకు ప్రతిరోజు లైన్ లోకేషన్ ఏర్పాటు చేసినప్పటికీ ఇటీవలే దాన్ని అమలు చేయకపోవడంతో జిల్లాలు ఉపాధ్యాయులు మారుమూల ప్రాంతాల్లో బదులకు దుమ్మా కొడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నట్టు విద్యాశాఖ అధికారులు తెలుపుతున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అధికారితీరుపై సంఘాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది. జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలలను తనిఖీ చేసుకున్నప్పటికీ ఫలితాల్లో కూడా ఎలాంటి మార్పు కనిపించలేదు. రెండేళ్లుగా పదవ తరగతిలో నిర్మల్ జిల్లా రాష్ట్రస్థాయిలోని ప్రథమ స్థానంలో నిలపగా ఈ విద్యాశా ఖ అధికారి పని తీరు కారణంగా ఆస్థానం 15కు పడిపోయిందని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారుఇటీవలి నిర్వహించిన ఉపాధ్యాయుల సర్దుబాటులో విద్యాశాఖ అధికా రులు నిబంధనలకు వ్యతిరేకంగా సర్దుబాటు ప్రక్రియ వారు అనుకున్న వారికి చేసినట్టు చర్చ జరుగుతుంది. కొందరు ఉపాధ్యాయుల సంఘాల నేతల డిమాండ్ ను బట్టి వారికి అనుకూలమైన టీచర్లకు సర్దుబాటులో అవకాశం కల్పించారు కుంటాల మండలంలోని కల్లూరు లో ఇద్దరు ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు సర్దుబాటు చేయడంతో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చేసిన సంగతి తెలిసింది భైంసా మండలంలోని ఓ గ్రామంలో ఇద్దరు ఉపాధ్యాయులను వేరే పాఠశాల పంపడంతో వారు పాఠశాలకు తాళం వేశారు నిర్మల్ మండలంలోని తల్వేదా గ్రామంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సంఘ నేతకు నిర్మల్ పట్టణంలోని కస్బా స్కూలుకు డిప్రెషన్ పై ఓరల్ రూపంలో పంపడంతో ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నట్టు తెలిసింది.జిల్లాలో మొత్తం 138 మందిని విద్యా శాఖ సర్దుబాటు చేయగా కొన్ని పాఠశాలలో విద్యార్థులు ఉన్నప్పటికీ విద్యాశాఖ దాన్ని పరిగణలోకి తీసుకోకుండా అక్కడ ఉపాధ్యా యులను వేరే పాఠశాలకు డిప్యూటేషన్ పంపడంపై విమర్శలు వస్తున్నాయి. మారుమూల పాఠశాలలు పనిచేసే ఉపాధ్యాయులు సర్దుబాట్లు బాగుందా మైదాన ప్రాంత పాఠశాలకు డిప్యూటేషన్ లపై పంపడంపై కొన్ని ఉపాధ్యాయ సంఘాల నేతలు తీవ్రంగా మండిపడుతున్నాయి. కొన్ని సంఘాల ఉపాధ్యాయుల కు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని వారు డిఓపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇందులో బాగానే మూడు రోజుల క్రితం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయ నేతతో గొడవ జరిగి వివాదం ఏర్పడి పోలీస్ స్టేషన్ వరకు చేరుకుంది. ఉపాధ్యాయ సంఘ నేతపై జిల్లా విద్యాశాఖ అధికారి కలెక్టర్ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేయడంతో ఆ నేత తలను కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద లిఖితపూర్వకంగా పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించడం విద్యాశాఖ గాడి తప్పుతున్నందుకు ప్రత్యేక నిదర్శనంగా చెప్పవచ్చు.విద్యాశాఖ అధికారి కూడా కొన్ని విషయాల్లో తాను చెప్పింది విదంగా కొన్ని ఉపాధ్యాయులను మానసికంగా వేధిస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రతిరోజు డీఈవో కార్యాల యంలో ఏదో ఒక పంచాయతీ నడుస్తుంది. కేజీబీవీ పాఠశాల తనిఖీల్లో కూడా కొందరికి అన్యాయం చేశారని కొందరు తప్పులు చేసిన పట్టించుకోవ డంలేదని

విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారుజిల్లా లో విద్యాశాఖ పనితీరు వివాదాలకు కేంద్ర బిందువు కావడంతో కావడం తో ఆ ప్రభావం ఆ ప్రభావం అటు ఉపాధ్యాయులపై ఇటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై పడుతుంది. ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు అందరూ పేద విద్యార్థులకు కావడంతో ప్రభుత్వ పాఠశాల బలోపిత చేసినందుకు జిల్లా కలెక్టర్ వెంటనే చర్య తీసుకోవాలి. పాఠశాలలో నిరంతరంగా తనిఖీలు చేస్తున్న కలెక్టర్ అక్కడి లోపాలను గుర్తించినప్పటికీ చర్యలు చేపట్టడంలో కొంత జాప్యం చేయడం వలన విద్యాశాఖలో వివాదాలు రోజురోజుకు వివాదాలు ముదురుతు న్నాయి.జిల్లా విద్యాశాఖ అధికారి పైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ పనితీరుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టిసాధించాలి కొందరు ఉపాధ్యాయులు సంఘాల పేరుతో రాజకీయం చేసి విద్యాశాఖను పక్కదారి పట్టించేందుకు కుట్ర పన్నుతున్న వారిపై దృష్టి సారించి చర్యలకు పూనుకుంటూనే విద్యాశాఖ గాడిలో పడే అవకాశం ఉంది. జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న జిల్లా అధికారులతో పాటు కొందరు అధికారు ల తీరుపై కూడా ప్రత్యేక దృష్టి విద్యా శాఖను గాడిలో పెడితేనే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ప్రజలు కోరుతున్నారు. అధికారులు ఏమి స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## ఫ్లాగ్ కోడ్ ప్రకారం జాతీయ జెండాల
# గౌరవ ప్రద దహనం

### వెన్నెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలో జాతీయ జెండాల సేకరణ - దగ్ధం





**హైదరాబాద్, ఆగస్టు 15, (తెలంగాణ దిశ) :** త్రివర్ణ పతాకం భారతీయుల గౌరవానికి ప్రతీక. అటువంటి పతాకానికి భంగం కలగకుండా చూసుకోవడం ప్రతి భారతీయ పౌరుడి బాధ్యత. ప్రభుత్వం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ప్రచారంతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడానికి పౌరులందరినీ ప్రోత్సహిస్తుంది. హర్ ఘర్ తిరంగా ప్రచారంతో పౌరులందరూ తమ ఇల్లు, కార్యాలయం, గ్రామం, నగరాల్లో జాతీయ జెండాను ఎగుర వేయాలని ప్రభుత్వం కోరింది. ఇందులో భాగంగా వివిధ వర్గాల ప్రజలు జాతీయ జెండాలను ఎగురవేశారు. కానీ జెండా వందన కార్యక్రమం ముగిసిన తరవాత సదరు జెండాలను ఏవిధంగా భద్రపరచాలి, అలానే గాలికి చిరిగిన, మరల ఉపయోగించడానికి వీలు లేని జెండాలను ఇష్టారీతిన ధ్వంసం చేయకూడదనే కఠిన నిబంధనలు ఉన్నాయి. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన ప్రభుత్వం సదరు నిబంధనలను గాలికి వదిలివేయడం వల్ల నేలపై, నీటిల, చెత్తకుప్పలు లాంటి ప్రదేశాల్లో అవగాహన లేని వ్యక్తులు సదరు జెండాలను పడేస్తున్నారు. ఈవిషయంపై వెన్నెల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సుంకర నరేష్ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా జాతీయ వేడుకలు ముగిసిన రోజు రాత్రి నగరమంతా తిరిగి పారిశుధ్య కార్మికులు చీపురు పెట్టే కంటే ముందుగా సదరు జెండాలను సేకరించి వాటిని ఫ్లాగ్ కోడ్ 2022 ప్రకారం గౌరవప్రదంగా ఖననం/ దహనం చేసే ప్రక్రియను నిర్వహించారు.యువతలో, ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేలా చేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 79 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అర్ధరాత్రి జోరు వానలో తన తోటి సభ్యులు ఉద్దగిరి అఖిల్, ఇతరులతో కలిసి ఎప్పటి లాగానే ఈ కార్యక్రమం నిర్వహించారు.



# బీఎస్పీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేయాలి




**పెద్దపల్లి,తెలంగాణ దిశ :** బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రానున్న స్థానిక ఎన్నికలలో విజయం సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని నియోజకవర్గ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య పిలుపుని చ్చారు. పెద్దపల్లిలో ని బీఎస్పీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌ఛార్జి పేగ నరేష్, జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య హాజరై మాట్లాడుతూ బీఎస్పీ ని మరింత బలోపేతం చేయడానికి వెంటనే మండల, సెక్టార్,బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయా లను,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్న తీరును ప్రజలకు వివరించాలని నేతలు కోరారు. అలాగే, బీసీ ప్రజలను మోసం చేయడానికి ఇతర పార్టీలు పడుతున్న కుట్రలను కూడా ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే,వెంటనే బీసీ జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసి,వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, జిల్లా సీనియర్ నాయకులు గొట్టే రాజు, పొగుల ఆనంద్, పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సిపెల్లి కొమురయ్య, రామగుండం ఇన్‌ఛార్జి జింక ఉదయ్, కోశాధికారి మల్లరపు రవికుమార్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారదా, బీవీపీ జిల్లా కమిటీ సభ్యులు మచ్చ రాహుల్, మచ్చ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చక్కని స్వేచ్ఛ..




**ఏలూరు,తెలంగాణ దిశ :**మహిళలకు ఓ చక్కని స్వేచ్ఛ దక్కబోతోంది. పొద్దున్న బయటకి వస్తే.. బస్సు ఎక్కాలనిపిస్తే.. టికెట్ విషయంలో ఆలోచించా ల్సిన పనిలేదు. ఎందుకంటే ఆ రోజు నుంచి ఏపీలో అమలు కానున్నది.. మహిళల ఉచిత బస్సు పథకం. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఇది ఒకటి. ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకుంటూ మహిళలకు నిజమైన ప్రయాణ స్వాతంత్ర్యం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఎక్కడి నుంచి ఎక్కడికైనా.. టికెట్ లేదు! ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించాలన్నా టికెట్ తీసుకోవాల్సిన అవసరం లేదు. ఉచిత బస్సు ప్రయాణానికి రాష్ట్ర ప్రభుత్వం పూరి సన్నాహాలు పూర్తిచేసింది. మొదటి విడతగా 6,700 బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. వీటిలో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ వంటి తరగతులు ఉన్నాయి. అంటే ఒకే రూల్.. ఈ కేటగిరీలో ఉన్న బస్సుల్లో ప్రయాణించండి, టికెట్ అడగరు! ప్రతి రూపాయి ప్రజలకే? ఖర్చు ఏటా రూ.1,950 కోట్లు ఉచిత ప్రయాణం అంటే ఖర్చు లేనట్టు కాదు. ప్రభుత్వం మాత్రం బడ్జెట్ మీద భారీ భారం వేసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఏటా రూ.1,950 కోట్లు ఖర్చు చేస్తూ.. రాష్ట్రంలోని మహిళల ప్రయాణ భద్రత, ఆర్థిక స్వేచ్ఛ కోసం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఇది ఓ పెట్టుబడి లాంటిది.. మహిళల అభివృద్ధిలో పెట్టే పెట్టుబడి! ముగ్గురు మంత్రుల అధ్యయన యాత్ర ముగ్గురు మంత్రులతో కలిసి మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకి వెళ్లారు. అక్కడ ఉచిత బస్సు పథకం ఎలా అమలవుతోంది? ప్రజలకు ఏమవుతుంది? ప్రభుత్వం ఎలా నడుపుతోంది? అన్నీ తెలుసుకున్నారు. ఆ అనుభవాన్ని మిక్స్ చేసి, ఏపీలో మరింత మెరుగ్గా అమలు చేయాలన్న లక్ష్యంతో పథకాన్ని రూపొందించారు. బస్టాండ్లు కూడా కొత్తగా మారనున్నాయి బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇస్తున్నామంటే.. బస్టాండ్లు అలాగే వదిలేస్తారా? ఖచ్చితంగా కాదు అంటోంది ప్రభుత్వం. బస్టాప్‌లు, బస్టాండ్లలో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కుర్చీలు, ఫ్యాన్‌లు, పెయింటింగ్స్, మరమ్మతులు.. అన్నీ బస్టాండ్‌లో కనిపించేలా మార్పులు తెస్తున్నారు. ప్రయాణం సులభంగా ఉండాలి, ఉచిత ప్రయాణం ఇవ్వడమే కాదు.. భవిష్యత్ దృష్టితో ఎలక్ట్రిక్ బస్సులనుఆర్టీసీలో చేర్చనున్నారు. దీని వల్ల పర్యావరణంపై ప్రభావం తక్కువగా ఉండటంతో పాటు, నిర్వహణ ఖర్చు తగ్గుతుంది. దీంతో ఎక్కువ బస్సులు, ఎక్కువ సర్వీసులు ఇవ్వడానికీ అవకాశం ఉంటుంది. మహిళలకు ప్రయాణ సౌలభ్యం, రాష్ట్రానికి గ్రీన్ ఫ్యూచర్. త్రిసభ్య కమిటీ నిర్ణయం.. ఈ పథకం అమలు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ అన్ని అంశాలు సమీక్షించి నిర్ణయం తీసుకుంది.

# ఉక్కు...ఎవరి హక్కు...




**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు సంబంధించి అదే అస్పష్టత కొనసాగుతోంది. ఒకవైపు ప్రైవేటీకరణ చేయమని చెబుతూ నే.. పెట్టుబడులు ఉపసంహరించుకుంటామనే సంకేతాలు ఇస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఒకవైపు విశాఖ స్టీల్ ఉత్పత్తి పెంచేందుకు గాను భారీగా ఆర్థిక సాయం ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. దీంతో ప్రైవేటీకరణ ఉండదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. కానీ చట్టసభల్లో మాత్రం ప్రైవేటీకరణ తప్ప మరో గత్యంతరం లేదన్నట్లు మాట్లాడుతోంది. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో విలీనం కూడా అసాధ్యమని చెబుతోంది. ఒకవైపు రాష్ట్రానికి వస్తున్న కేంద్ర ప్రతినిధులు ప్రైవేటీకరణ ఉండదని చెబుతున్నారు. పార్లమెంటుకు వచ్చేసరికి భిన్న ప్రకటనలు చేస్తున్నారు. దీంతో మరింత ఆందోళనకు గురవుతున్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగ కార్మికులు. అయితే కేంద్ర ప్రభుత్వం భిన్నంగా వ్యవహరిస్తుండడం ఏమిటన్న ప్రశ్న వినిపిస్తోంది. ఏదైనా నిర్ణయం కరెక్ట్ గా ఉండాలన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే తాజాగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశానికి సంబంధించి.. తాము వెనక్కి తగ్గే యోచనలో లేమని విషయాన్ని స్పష్టం చేసింది కేంద్రం. 100% పెట్టుబడుల ఉపసంహరణ ఉంటుందన్న క్యాబినెట్నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం మరోసారి వెల్లడించింది. ఏపీకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, గొల్ల బాబురావు అడిగిన ప్రశ్నలకు గాను కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.' విశాఖ స్టీల్ ప్లాంట్లో 100% పెట్టుబడుల ఉపసంహరణ చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేసే ప్రతిపాదన లేదు. ఇప్పటివరకు ప్లాంట్లో 1017 మంది ఉద్యోగులు టిఆర్ఎస్ కు దరఖాస్తు చేశారు. అదే సమయంలో కేంద్రం అందించే 11 వేల కోట్ల సాయానికి సంబంధించి ఇప్పటివరకు రూ.984 కోట్లు విడుదల చేసినట్లు కూడా మంత్రి తెలిపారు. ఒకవైపు సెయిల్ లో విలీనం లేదని చెబుతున్నారు. పెట్టుబడుల ఉపసంహరణ తప్పదని తేల్చేశారు.విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అంశం గత కొన్నేళ్లుగా కుదిపేస్తోంది. కేంద్రం నుంచి అనేక రకాల ప్రతిపాదనలు కూడా వచ్చాయి. ప్రైవేటీకరణ అంశం బయటకు వచ్చిన నాటి నుంచి కార్మికులతో పాటు ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. ఉత్తరాంధ్ర ప్రజల నుంచి కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం అయింది. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లోవిలీనం చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కేంద్రం లీకులు ఇచ్చింది. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ మనుగడ సాధించాలంటే సెయిల్ లో విలీనం చేస్తే మంచిదనే ఆలోచనకు వచ్చింది. అయితే అటువంటి ప్రక్రియ ఏమీ జరగలేదు. 11 వేల కోట్ల రూపాయలకు పైగా సాయం ప్రకటించినా.. ఇప్పటివరకు 1000 కోట్లు కూడా మంజూరు చేయలేదు. మరోవైపు విశాఖ స్టీల్ నష్టాల బారి నుంచి బయటపడేందుకు స్టీల్ ప్లాంట్ కు చెందిన 1500 నుంచి 2000 ఎకరాల భూములను ఎన్ ఎం డి సి కి విక్రయించే ప్రతిపాదనలు, బ్యాంకు రుణాల వంటి అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయాలని గతంలో నిర్ణయించగా.. అప్పటినుంచి ఇప్పటివరకు ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో వైసీపీ సభ్యులు ప్రశ్నించడం.. సంబంధిత మంత్రి సమాధానాలు ఇవ్వడం చూస్తుంటే మాత్రం.. పలు అనుమానాలకు తావిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# రైలు ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్..

హైదరాబాద్, : రైల్వే.. దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ. రోడ్డు మార్గాలు ఉన్నా.. దూరప్రాంత ప్రాయాణాలకు ఎక్కువ మంది ఉపయోగించే రవాణా సాధనం రైలు. పేద, మధ్యతరగతిలోపాటు సంపన్నులు కూడా రైలు ప్రయాణాన్ని సౌకర్యంగా భావిస్తారు. భారత రైల్వే ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. కానీ, ఇప్పటికీ రద్దీకి తగినట్లుగా రైలు సౌకర్యాలు అందుబాటులో లేవు. ఏటా వేలాది మంది ప్రయాణికులు టికెట్ రద్దు చేసుకోవడమే ఇందుకు నిదర్శనం. గడిచిన మూడేళ్లలో 1.09 కోట్ల టికెట్లు రద్దయ్యాయి. దీంతో రైల్వే భారీగా ఆదాయం కోల్పోయింది. ఇందుకు ప్రధాన కారణం రైలు టికెట్ కన్‌ఫామ్ కాకపోవడమే. కొవిడ్ తర్వాత ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటకం వైపు పెరిగిన ఆసక్తి రైలు ప్రయాణ డిమాండ్‌ను గణనీయంగా పెంచింది. అయితే, వెయిటింగ్ లిస్ట్ సమస్య, టికెట్ కన్ఫర్మేషన్ లేకపోవడం వల్ల ప్రయాణికులు ప్రయాణాలను రద్దు చేసుకోవాల్సి వస్తోంది. ఇంత పెద్ద ఎత్తున టికెట్లు రద్దయ్యాయంటే.. దేశంలో రైళ్ల డిమాండ్ ఏమేరకు ఉందో అర్థమవుతుంది.కొవిడ్ మహమ్మారి తర్వాత ప్రజలు ప్రకృతి పర్యాటక కేంద్రాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలైన తిరుపతి, విశాఖపట్నం, ఢిల్లీ వంటి ప్రాంతాలకు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. విమాన టికెట్ల ధరలు గణనీయంగా పెరగడంతో రైలు ప్రయాణం సరసమైన ఎంపికగా మారింది.

అయితే, సికింద్రాబాద్, విజయవాడ, తిరుపతి వంటి ప్రధాన మార్గాల్లో రైళ్ల సంఖ్య డిమాండ్‌ను తట్టుకోలేకపోతోంది. పండగలు, వేసవి సెలవుల సమయంలో సగటున 400?500 సీట్ల వెయిటింగ్ లిస్ట్ సాధారణమైంది. దీంతో చాలామంది బుకింగ్‌కు దూరంగా ఉంటున్నారు. లేదా టికెట్ కన్ఫర్మ్ కాకపోవడంతో ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు.మూడేళ్లలో దక్షిణ మధ్య రైల్వేలో 1.09 కోటి టికెట్లు రద్దయ్యాయి, సగటున ఏటా 36.3 లక్షల మంది



ప్రయాణికులు ప్రయాణానికి దూరమయ్యారు.

ఇందులో 66% (72.13 లక్షలు) స్లీపర్ క్లాస్ టికెట్లు, చైర్‌కార్‌లో 1.15 లక్షలు, సెకండ్ సిటింగ్‌లో 4 లక్షల మంది ఉన్నారు. ఈ రద్దులు టికెట్ కన్ఫర్మేషన్ లేకపోవడం వల్ల సంభవిస్తున్నాయి. వందేభారత్, రాజధాని, దురంతో, శతాబ్ది వంటి వేగవంత రైళ్లు ధర ఎక్కువైనప్పటికీ, వేగం, సౌకర్యం కారణంగా డిమాండ్‌లో ఉన్నాయి. సికింద్రాబాద్? విశాఖపట్నం మార్గంలో రెండు వందేభారత్ రైళ్లు ఉన్నప్పటికీ, టికెట్లు త్వరగా అయిపోతున్నాయి.

ఈ రైళ్లు పూర్తిగా ఏసీ బోగీలతో నడుస్తున్నప్పటికీ, సామాన్య ప్రయాణికులకు స్లీపర్, సెకండ్ సిటింగ్ వంటి సరసమైన ఎంపికలు ఎక్కువగా అవసరమవుతున్నాయి. ఈ డిమాండ్‌ను తీర్చడానికి రైల్వే శాఖ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. టికెట్ రద్దుల వల్ల దక్షిణ మధ్య రైల్వే గత మూడేళ్లలో రూ.395.03 కోట్ల ఆదాయాన్ని కోల్పోయింది. ఈ నష్టం అదనపు బోగీలు లేదా రైళ్లను ఏర్పాటు చేయడం ద్వారా నివారించే అవకాశం ఉంది. రద్దు ఛార్జీల రూపంలో రైల్వే రూ.698 కోట్లు సంపాదించినప్పటికీ, ఇది దీర్ఘకాలిక ఆదాయంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

# కశ్మీర్ లో ఎయిర్ ఫీల్డ్

శ్రీనగర్, : మనకు పక్కలె బల్లెంలా మారిన పాకిస్తాన్, చైనా తరచూ కవ్వింపు చర్యలతో భారత్‌ను ఇబ్బంది పెడుతున్నాయి. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుండగా, చైనా ఆక్రమణకు తెగబడుతోంది. తరచూ చైనా మ్యాప్‌ను మారుస్తోంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని భారత్‌భూభాగాన్ని తన భూభాగంగా చూపుతోంది. ఇదే సమయంలో లద్దాఖ్, గాల్వాన్ తదితర ప్రాంతాల్లో సైనిక శిబిరాలు ఏర్పాటు చేసి భారత్‌ను బెదిరిస్తోంది. ఈ తరుణంలో చైనాకు చెక్ పెట్టేందుకు భారత సైన్యం కీలక నిర్మాణం చేపట్టింది. అక్టోబర్ నాటికి పూర్తయ్యే ఈ నిర్మాణంతో చైనాపై మన కంట్రోల్ ఉండే అవకాశం ఉంది. లద్దాఖ్‌లోని న్యూమా వద్ద, చైనాతో సరిహద్దు రేఖ(ఎల్‌ఏసీ)కి కేవలం 35 కిలోమీటర్ల దూరంలో, 13,470 అడుగుల ఎత్తులో నిర్మితమవుతున్న ముద్ ఎయిర్‌ఫీల్డ్ భారత రక్షణ వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలుస్తోంది. అక్టోబర్ 2025 నాటికి పూర్తయ్యే ఈ ఎయిర్‌ఫీల్డ్, ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అడ్వాన్స్‌డ్ ల్యాండింగ్ గ్రౌండ్ (ఏఎల్‌జీ)గా గుర్తింపు పొందనుంది. 2.7 కిలోమీటర్ల పొడవైన రన్‌వేతో నిర్మితమవుతున్న ఈ ఎయిర్‌ఫీల్డ్, భారత ఫైటర్ జెట్లు, హెవీ?లిఫ్ట్ ట్రాన్స్‌పోర్ట్ విమానాలు, హెలికాప్టర్‌లను నిర్వహించగల సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ ఎయిర్‌ఫీల్డ్ వ్యూహాత్మక స్థానం ఉన్నత సాంకేతికత భారత్ సరిహద్దు రక్షణను గణనీయంగా బలోపేతం చేస్తుంది.న్యూమా ఎయిర్‌ఫీల్డ్ లద్దాఖ్‌లోని డేమ్‌చోక్, డెప్సాంగ్, గాల్వ వంటి వ్యూహాత్మకంగా కీలకమైన ప్రాంతాలను రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. 2020లో గాల్వాన్ లోయలో చైనాతో జరిగిన ఘర్షణ తర్వాత, ఈ ప్రాంతంలో సైనిక సన్నద్ధతను పెంచేందుకు భారత్ వేగవంతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిని చేపట్టింది. డేమ్‌చోక్, డెప్సాంగ్ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన ఒప్పందాలు ఈ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను పునరుద్ధరించాయి. అయినప్పటికీ, న్యూమా ఎయిర్‌ఫీల్డ్ సామీప్యత ఈ ప్రాంతాల్లో ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సైనిక స్పందనను సాధ్యం చేస్తుంది. ఈ ఎయిర్‌ఫీల్డ్ ద్వారా సైనిక సామగ్రి, సిబ్బంది, లాజిస్టిక్ సపోర్ట్‌ను త్వరితగతిన సరఫరా చేయవచ్చు. ఇది చైనా దురాక్రమణలను అడ్డుకోవడంలో కీలకంగా మారుతుంది.2020 గాల్వన్ ఘర్షణ తర్వాత, భారత్ లద్దాఖ్, చుట్టుపక్కల ప్రాంతాల్లో రోడ్లు, సొరంగాలు, వంతెనలు, ఎయిర్‌ఫీల్డ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేసింది. న్యూమా ఎయిర్‌ఫీల్డ్ ఈ వ్యూహాత్మక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన భాగం. 2021లో రూ. 214 కోట్ల బడ్జెట్‌తో ఆమోదించబడిన ఈ ప్రాజెక్ట్, కఠినమైన వాతావరణ పరిస్థితులు, తక్కువ ఆక్సిజన్ స్థాయిలు, సవాళ్లతో కూడిన భూభాగంలో నిర్మితమవుతోంది. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో, కల్నల్ పొనుంగ్ డోమింగ్ నేతృత్వంలో ఈ ప్రాజెక్ట్ 90?95% పూర్తయింది, ఇది భారత్ యొక్క సరిహద్దు రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుంది. ఈ ఎయిర్ ఫీల్డ్ సైనిక అవసరాలతోపాటు పౌర వినియోగానికి కూడా ఉపయోగపడనుంది. లద్దాఖ్‌లోని రిమోట్ ప్రాంతాలలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, పర్యాటకాన్ని ప్రోత్సహించడం, స్థానిక సమాజాలకు అవసరమైన సేవలను అందుబాటులోకి తీసుకురావడం వంటి ప్రయోజనాలను ఈ ఎయిర్‌ఫీల్డ్ అందిస్తుంది.న్యూమా ఎయిర్‌ఫీల్డ్ భారత్ సరిహద్దు రక్షణ వ్యూహంలో ఒక ముఖ్యమైన అడుగు. చైనా గత కొన్ని సంవత్సరాలుగా ఎల్‌ఏసీ వెంట తన వైమానిక స్థావరాలను ఆధునీకరిస్తూ, జే?20 స్టెల్త్ ఫైటర్లు, డ్రోన్‌లు, ఇతర అధునాతన విమానాలను మోహరిస్తోంది. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు, న్యూమా ఎయిర్‌ఫీల్డ్ భారత్‌కు వేగవంతమైన సైనిక స్పందన సామర్థ్యాన్ని అందిస్తుంది. అదే సమయంలో, ఈ ఎయిర్‌ఫీల్డ్ లద్దాఖ్‌లోని రిమోట్ ప్రాంతాలకు కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. ఈ ప్రాజెక్ట్ భారత్ యొక్క 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా, రక్షణ, అభివృద్ధి రెండింటినీ సమతుల్యం చేస్తుంది

# అరెస్ట్ చేస్తారా...?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** కేసీఆర్‌ను హింసించడానికే కాళేశ్వరం రిపోర్టు పేరుతో కుట్ర చేస్తున్నారని హరీష్ రావు అనుమానిస్తున్నారు. అరెస్టులు ఉండవచ్చని భయపడవద్దని కేసీఆర్ తన పార్టీ నేతలకు కూడా ధైర్యం చెబుతున్నారు. కాళేశ్వరం రిపోర్టులో ఉన్న సీరియస్ నెస్.. కేసీఆర్ పాత్ర గురించి విస్పష్టంగా చెప్పిన వైనం చూస్తే.. అసెంబ్లీలో చర్చల తర్వాత క్రిమినల్ చర్యలకు సిఫారసు చేసే అవకాశం ఉంది. అదే జరిగిదే ఏ 1గా కేసీఆర్ ఉంటారు. తప్పనిసరిగా అరెస్టు చేయక తప్పదు. ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ ఎలాంటి వ్యూహాలు సిద్ధం చేసుకుంటుందన్నదే ఇప్పుడు అసలు కీలకం.కేసీఆర్ ఉద్యమనాయకుడు. తెలంగాణ ప్రజలందర్నీ కదిలించి స్వరాష్ట్రం దిశగా అందరూ రోడ్డెక్కే పరిస్థితి కల్పించారు. తెలంగాణ జాతిపిత అని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటూ ఉంటారు. దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నా కేసీఆర్ రాష్ట్రంలో దిగ్గజ నేత. అయితే ఆయనను అరెస్టు చేస్తే ప్రజల నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందన్నది మాత్రం ఎవరూ అంచనా వేయలేకపోతు న్నారు. కేసీఆర్ కుమార్తె కవితను అరెస్టు చేసినప్పుడు సామాన్య ప్రజలు ఎవరూ పట్టించుకోలేదు. కనీసం బీఆర్ఎస్ నేతలు కూడా పట్టించుకోలేదు. మరి కేసీఆర్ ను అరెస్టు చేస్తే ఎలా స్పందిస్తారన్నది బీఆర్ఎస్ నేతలకూ అంతు చిక్కడం లేదు.రాజకీయ నేతల అరెస్టులను ప్రజలు రెండు రకాలుగా చూస్తారు. ఒకటి నిజంగా అవినీతి లేదా తప్పు చేసి జైలుకెళ్లడం, రెండు కక్ష పూరితంగా అరెస్టు చేయడం. ఏపీలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు ఎలాంటి విచారణ ప్రక్రియ లేకుండా.. తప్పు ఏం చేశారో చెప్పకుండా రాత్రికి రాత్రి అరెస్టు చేశారు. ఉద్దేశపూర్వకంగా జైల్లో పెట్టారు. ఈ విషయాలను ప్రజలు నమ్మారు. అందుకే ప్రజల నుంచి రియాక్షన్ వచ్చింది. కానీ కేసీఆర్ విషయంలో రేవంత్ సర్కార్ అలా చేయడం లేదు. ఆయన కాళేశ్వరం ద్వారా తెలంగాణ ప్రజల ఆస్తుల్ని దోచుకున్నారని ప్రజల ముందు పెడుతున్నారు. విస్తృత చర్చ చేస్తున్నారు. అరెస్టులు ఖాయమన్న అభిప్రాయాన్ని కలిగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ?కేసీఆర్ ను అరెస్టు చేసినప్పుడు అనుకున్నదేగా అని చాలా మంది సైలెంట్ అయిపోయే అవకాశం ఉంది. రియాక్షన్ కనిపించదుబీఆర్ఎస్ పార్టీకి సానుభూతి వస్తుందా లేదా అన్న విషయమే కీలకం. ఇక్కడ రాదు అని చెప్పడానికి ఇతర కారణాలు కూడా ఉన్నాయి. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు విపక్ష నేతల్ని వేధించడమే దీనికి కారణం. రేవంత్ రెడ్డిని ఎన్ని సార్లు జైళ్లలో పెట్టారో చెప్పాల్సిన పని లేదు. ఆయన కుమార్తె పెళ్లికి కూడా కొన్ని గంటల పాటే వచ్చి వెళ్లాల్సి వచ్చింది. ఆ తర్వాత డ్రోన్ కేసులో అరెస్టు చేసి కరుడు గట్టిన నేరస్తుల మధ్య పెట్టారని కూడా వాపోయారు. ఇక బండి సంజయ్ కు ఓ ప్రశ్నాపత్నం వాట్సాప్ ఫార్వార్డ్ ను చూపించి అరెస్టు చేశారు. ఇవన్నీ ప్రజల మైండ్ లో ఉన్నాయి. చేసిన వాటికి ప్రతిఫలంగానే జరుగుతున్నాయని ప్రజలు అనుకునే ప్రమాదం ఉంది. ఇలా అనుకుంటే కేసీఆర్ అరెస్టు బీఆర్ఎస్ ఉనికి ప్రమాదం తెచ్చి పెడుతుందన్న ఆందోళన ఆ పార్టీ క్యాడర్ లో ఉంది.కేసీఆర్ వయసు, ఆరోగ్యం కారణంగా అరెస్టు చేయడం అనేది మంచి నిర్ణయం కాకపోవచ్చని ప్రభుత్వం భావిస్తే? అరెస్టు చేయకుండానే విచారణ చేసే అవకాశం ఉంది.

# ట్రంప్ టారిఫ్‌ల మోత - నష్టాల్లో దేశీయ మార్కెట్లు



దేశీయ మార్కెట్లు గురువారం నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల నడుమ దేశీయ సూచీలు నష్టాల్లో ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనకూడదని ఇచ్చిన తన హెచ్చరికలను పట్టించుకోని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల భారం పెంచడం దేశీయ మార్కెట్లపై ప్రభా వం చూపించింది. ఉదయం 9.36 గంటల సమయంలో సెన్సెక్స్ 215పాయింట్ల నష్టంతో 80,336వద్ద మొదలైంది.నిఫ్టీ67 పాయింట్లు క్షీణించి, 24,502 వద్ద కదలాడుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇండియాపై మరోసారి 25 శాతం సుంకాలను ప్రకటించారు. త్వరలోనే కొత్త టారిఫ్ అమల్లోకి రానుంది. ఈసారి కూడా రెపో రేటును యథాతథంగా 5.5 శాతం వద్దే స్థిరంగా ఉంచుతున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజరు మల్హోత్రా చెప్పారు. హీరో మోటార్‌కార్ప్, ట్రెంట్, సిప్లా, టైటాన్ కంపెనీ, టెక్ మహీంద్రా షేర్లు లాభాల్లో ఉన్నాయి. టాటా మోటార్స్, కొటక్ మహీంద్రా, జియో ఫైనాన్షియల్, టాటా స్టీల్, ఓఎన్‌జీసీ స్టాక్స్ నష్టాల్లో ఉన్నాయి. భారత్ దిగుమతులపై ఇప్పటికే 25 శాతం సుంకాలను విధించిన ట్రంప్.. దానిని 50 శాతానికి పెంచారు.అదనంగా జరిమానా, సుంకంగా దీనిని పేర్కొంటూబుధవారం కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. గతంలో ప్రకటించిన 25 శాతం సుంకాలు గురువారం నుంచే అమల్లోకి వస్తాయి. కొత్తగా విధించిన అదనపు 25 శాతం సుంకాలను ఈనెల 27 నుంచి అమలు చేస్తామని ప్రకటించారు. ఈ సమయంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ మూడు పైసలు పెరిగి 87.69గా ప్రారంభం కావడం గమనార్హం.

# బ్రహ్మోస్ మిస్సైల్‌కు ట్రంప్ భయపడ్డాడా?

**వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదికలో సంచలన విషయాలు..!**

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌లోని లక్ష్యాలపై భారత్ బ్రహ్మోస్ క్రూయిజ్ మిస్సైల్స్‌తో దాడి చేసిందని అమెరికాకు నిఘా వర్గాల సమాచారం అందింది. భారత్–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైతే భారత్ బ్రహ్మోస్ మిస్సైళ్లలో అణ్వాయుధాలను అమర్చవచ్చని అమెరికా ఆందోళనకు గురైనట్లుగా వాల్ స్ట్రీట్ జర్నల్ (%బొజీ%) నివేదిక పేర్కొంది. ఈ మిస్సైల్స్‌కు అణ్వాయుధాలను జోడిస్తే పరిస్థితి ఎలా ఉంటుందోనని ట్రంప్ జరిపాలన భయపడిందని, బ్రహ్మోస్ క్షిపణికి న్యూక్లియర్ వార్‌హెడ్స్‌ను మోసుకువెళ్లే సామర్థ్యం ఉందని అమెరికా నిఘా సంస్థలు భావించాయని, ట్రంప్ పరిపాలనలోని ప్రస్తుత, మాజీ అధికారులు సైతం చెప్పినట్లుగా నివేదిక పేర్కొంది. పరిస్థితి మరింత దిగజారితే భారతదేశం ఈ క్షిపణులకు అణ్వాయుధాలను జోడించవచ్చని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళనకు గురయ్యారని.. దాంతో పాకిస్తాన్ సైతం అణ్వాయుధాలతో దాడి చేయవచ్చని భావించారని.. ఈ భయం కారణంగానే వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోలను భారత్, పాక్ నేలతో మాట్లాడాలని కోరినట్లు నివేదిక తెలిపింది. బ్రహ్మోస్ క్షిపణిలో సాంప్రదాయ (అణ్వాయుధేతర) ఆయుధాలు మాత్రమే ఉన్నాయని భారత్ గతంలో ఎన్నోసార్లు క్లారిటీ చేసింది. వాటిని భారత సైన్యం ఆర్టిలరీ రెజిమెంట్, వైమానిక దళం, నౌకాదళం మాత్రమే మిస్సైల్స్‌ని నిర్వహిస్తున్నాయి. అణ్వాయుధాలను మోసుకెళ్లగల క్షిపణులు స్ట్రాటజిక్ ఫోర్స్ కమాండ్ నియంత్రణలో ఉన్నాయి. బ్రహ్మోస్ క్షిపణిలో 200 నుంచి 300 కిలోల సాంప్రదాయ పేలుడు పదార్థాలను అమర్చవచ్చు. ఈ క్షిపణి చాలా ఖచ్చితత్వంతో వేగంగా దాడి చేయగలదు. వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదిక ప్రకారం.. భారతదేశం–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత అణు యుద్ధంగా మారవచ్చని ట్రంప్ ఆందోళన చెందారు. పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని, అమెరికా నేరుగా జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని వైట్ హౌస్ భావించింది. ట్రంప్ తన వ్యక్తిగత సంబంధాలను ఉపయోగించి భారతదేశం, పాకిస్తాన్ నాయకులతో మాట్లాడి సంక్షోభాన్ని నివారించడానికి ప్రయత్నించారని వైట్ హౌస్ అధికారి ఒకరు చెప్పినట్లు నివేదిక పేర్కొంది. అయితే, బ్రహ్మోస్‌ని ప్రయోగించడం వల్లే భయపడ్డారా? లేదా? అన్నది ఆ అధికారి చెప్పలేదని నివేదికతెలిపింది. వాల్ స్ట్రీట్ జర్నల్ వాషింగ్టన్‌లోని భారత




రాయబార కార్యాలయాన్ని ప్రశ్నించిన సమయంలో.. భారత్ 'మొదట ఉపయోగించకూడదు' అంటే తొలుత అణు దాడి చేయకూడదు అనే విధానాన్ని అనుసరిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. మే పాకిస్తాన్‌తో జరిగిన ఘర్షణ సమయంలో, భారతదేశం బ్రహ్మోస్ క్షిపణులతో అనేక కీలకమైన పాకిస్తాన్ సైనిక స్థావరాలపై దాడి చేసిందని ఆ నివేదిక పేర్కొంది. వీటిలో వైమానిక దళ రన్‌వేలు, బంకర్లు, హ్యాంగర్లు ఉన్నాయి. బ్రహ్మోస్ క్షిపణిని భారతదేశ బ్రహ్మపుత్ర నది, రష్యా యొక్క మోస్క్వా నది పేర్లను కలిపి పెట్టారు. ప్రపంచంలోని ఏకైక సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి. గంటకు 3450 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తుంది. ఈ క్షిపణిని 1998లో ప్రారంభమైన వ్యూహాత్మక భాగస్వామ్యంలో భారత్‌కు చెందిన డీఆర్డీవో, రష్యాకు చెందిన ఎన్‌పీవో మాషినోస్ట్రోయెనియా సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. ఇప్పుడు భారతదేశంలో ఉత్పత్తి చేస్తున్నారు. శత్రు నౌకలపై దాడి చేయడం, భూమి, తీరప్రాంత భద్రతను లక్ష్యంగా చేసుకోవడం వంటి వివిధ ప్రయోజనాల కోసం నావికాదళం, వైమానిక దళం, సైన్యం ఉపయోగిస్తున్నాయి. బ్రహ్మోస్‌ను అడ్డుకోవడం చాలా కష్టమే. ఇందులో రెండు ఇంజిన్లు ఉంటాయి. తొలి దశలో ఘన ఇంధన బూస్టర్ మిస్సైల్ వేగంగా వెళ్లేలా చేస్తుంది. ఆ తర్వాత రామ్‌జెట్ ఇంజిన్ క్రూయిజ్ దశలో పని చేస్తుంది. ఫైర్ అండ్ ఫర్గాట్ వ్యవస్థపై పని చేస్తుంది. టార్గెట్ చేసి ఫైర్ చేసిన తర్వాత మళ్లీ ప్రత్యేకంగా మార్గదర్శనం చేయాల్సిన అవసరం ఉండదు. చాలా త్వరగా దిశను మార్చుకోవడంతో పాటు శత్రువుల రాడార్‌లను తప్పించుకొని దాడి చేస్తుంది.

# సినిమా..

# 'రాజాసాబ్'... సీక్వెల్ ఉంది.. కానీ..!



ప్రభాస్ నటిస్తున్న తాజా సినిమా 'రాజాసాబ్'. మారుతీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా హార్రర్ జోనర్‌లో రానుంది. ఇందులో ప్రభాస్ రెండు విభిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నారు. ప్రస్తుతం టాకీ పార్ట్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, సాంగ్స్ షూట్ వర్క్ బ్యాలెన్స్ ఉంది. తాజాగా చిత్ర నిర్మాత విశ్వప్రసాద్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ చిత్ర విశేషాలు చెప్పారు. 'ఈ సినిమా షూట్ అక్టోబర్‌కు పూర్తి అవుతుంది. మొత్తం ఈ సినిమా నాలుగున్నర గంటల ఫ్యూటేజ్ వస్తుంది. దాన్ని ఎడిట్ చేసి అక్కడడ క్కడ మ్యాచ్ చేసి మూడు గంటలు లేదా 2: 45 గంటలు అనేది డైరెక్టర్ కాల్. ఈ సినిమాలో ఫ్యాన్స్ కోరుకునే సాంగ్స్, కామెడీ, మాస్, స్టోరీ, విజువల్ గ్రాండియర్ అన్ని ఉంటాయి. ప్రభాస్ నుండి బెస్ట్ హారర్ కామెడీ సినిమా రాబోతుంది' అని అన్నారు. అలాగే రాజాసాబ్ సీక్వెల్‌పై కూడా మాట్లాడారు. 'రాజాసాబ్ 2' కచ్చితంగా ఉంది. కానీ ఆ కథకి 'రాజాసాబ్'కు సంబంధం ఉండదు. ఈ స్టోరీ కంటిన్యూ అవదు. మల్టివర్స్ టైప్‌లో రాజా సాబ్ ఫ్రాంచైజ్‌లో భారీ స్కేల్‌లో గ్రాండియర్‌గా ఉంటుంది' అని చెప్పారు.




# జక్కన్నపై ఇంట్రస్టింగ్ రూమర్..



భారతీయ సినిమా చరిత్రలోనే దర్శకధీరుడు రాజమౌళికి ప్రత్యేక స్థానంఉంది. దాదాపు రెండు దశాబ్దాల కెరీర్ లో ఆయన ఇప్పటి వరకు 12 సినిమాలు తెరకెక్కించారు. ఇందులో అన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ విజయాలు అందుకున్నాయి. సినిమాలు తెరకెక్కించ దంలో ఆయన స్క్రీన్ ప్లే, స్టోరీ టెల్లింగ్ వేటికవే సాటి. టాలీవుడ్ లో 100శాతం సక్సెస్ రేట్ ఉన్నఅతికొద్ది మంది దర్శకుల్లో ఆయన ఒకరు. ఆయన కెరీర్ లో పరాజయం అన్న మాటే లేదు. ఆయన స్క్రిప్ట్ రాసుకున్నారంటే పక్కాగా విజయం దక్కాల్సిందే.

అయితే విజువల్స్, గ్రాఫిక్స్, సీన్స్ షూటింగ్ లో మాత్రం ఆయన కాంప్రమైజ్ అవ్వరు. ఆయన అనుకున్నట్లు రాకపోతే మళ్లీ రీ షూట్ చేస్తారని, ఆయన అనుకున్నట్లు పక్కాగా ఔట్ పుట్ వచ్చేదాకా దాన్ని వదిలిపె ట్టరని ఇండస్ట్రీలో టాక్ ఉంది. అయితే ఆయన కెరీర్ లోనే ఫస్ట్ టైమ్.. స్క్రిప్ట్ ను మాడిఫై చేస్తున్నారనన్న ఇంట్రస్టింగ్ రూమర్ ఒకటి బయటకి వచ్చింది. ప్రస్తుతం ఆయన మహేశ్ బాబుతో ఎస్ఎస్ఎమ్ బీ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ గతనెలలో కెన్యాలో జరగాల్సి ఉంది. అయితే అక్కడ రాజకీయ అనిశ్చితి కారణంగా షెడ్యూల్ క్యాన్సిల్ అయ్యింది. ఈ టైమ్ ను రాజమౌళి స్టోరీ ఎడిట్ చేయడంపై పెట్టారని టాక్. కెన్యా షెడ్యూల్ క్యాన్సిల్ అవ్వడం.. కొత్త షెడ్యూల్ ప్రారంభం కాకపోవడంతో జక్కన్నకు ప్రస్తుతం కాస్త సమయం దొరికింది. దీంతో ఈ ఫ్రీ టైమ్ లో రైటర్ కమ్ డైరెక్టర్ దేవా కట్టాతో కలిసి కొన్ని ఎపిసోడ్ లనురీ రైట్ చేయడా నికి రాజమౌళి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో ప్రియాంక చోప్రా పాత్రతో పాటు ఇంకొన్ని ఎపిసోడ్ లు ఉన్నాయట.

కాగా, నిన్న ఒక చిన్నపాటి షెడ్యూల్ ప్రారంభమైంది. చిన్న చిన్న సన్నివేశాలు ఇందులో తెరకెక్కించనున్నారు. త్వరలోనే దక్షిణాఫ్రికాలో షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో భారీ సెట్స్ తో మ హేశ్- ప్రియాంక పైన కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రాతోపాటు ఆర్.మాధవన్, పృథ్వీరాజ్ సుకు మారన్ నటిస్తున్నారు. ఈచిత్రాన్నినిర్మాత కె.ఎల్. నారాయణ రూ.800 కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది.



# నడకే దివ్యౌషధం



జీవనశైలిలో మార్పులు, శారీరక శ్రమ తగ్గడం వల్ల.. హృద్రోగ బాధితులు పెరుగుతున్నారు. 30 ఏండ్లకే గుండె జబ్బులను స్వాగతిస్తున్నారు. ఇలాంటివారు సరైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, నడకను దినచర్యలో భాగం చేసుకుంటే.. హృదయం తేలికపడుతుందని అంటున్నారు. రోజూ కనీసం అరగంట వాకింగ్ చేస్తే.. ఆరోగ్యాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చని చెబుతున్నారు. గుండె జబ్బు వచ్చిందంటే.. వ్యాయామానికి దూరం అవుతుంటారు. కేవలం మందులు, ఆహారంలో జాగ్రత్తల తోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అనుకుంటారు. వ్యాయామం చేస్తే గుండెపై భారం పడుతుందనీ, ఇట్టే అలసిపోతామని అనుకుంటారు. కానీ, హృద్రోగులకు నడకకు మించిన వ్యాయామం లేదు. మందులు, ఆహారంతోపాటు రోజూ అరగంట నడక వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. మొదటి ఐదు నిమిషాలు చాలా నెమ్మదిగా నడవాలి. దీంతో వ్యాయాయానికి శరీరం సిద్ధమవుతుంది. నిదానంగా వేగాన్ని పెంచుకుంటూ పోవాలి. మళ్లీ వేగాన్ని నెమ్మదిగా తగ్గించుకుంటూ రావాలి. అలాకాకుండా ఒకేసారి నడక వేగాన్ని తగ్గిస్తే.. తలతిరగడం లాంటి సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది. ఎక్కువ వేగంతో తక్కువ దూరం నడవడం కన్నా.. తక్కువ వేగంతో ఎక్కువ దూరం నడిస్తే మంచి ఫలితం ఉంటుంది. కడుపు నిండా తిన్న తర్వాత వాకింగ్ చేయడం అంతమంచిది కాదు.నడక వల్ల గుండె వేగంతోపాటు శ్వాసరేటు క్రమబద్ధంగా పెరుగుతుంది.

# బిగ్ బాస్ సీజన్ 9..

## పోటీ మాములుగా ఉండదు మరి..!



బుల్లితెర ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతున్న బిగ్ బాస్ రియాలిటీ షో సక్సెస్ ఫుల్‌గా ఎనిమిది సీజన్స్ పూర్తి చేసుకుంది. మరి కొద్ది రోజులలో సీజన్ 9మొదలు కానుండగా, ఇప్పటికే ప్రమోషన్స్ మొదలు పెట్టారు. ఇటీవల పలు వీడియోలు విడుదల చేసి షోపై ఆసక్తి పెంచే ప్రయత్నం చేశారు. సెప్టెంబర్ 2025లో ఈ సీజన్ ప్రారంభం కానుండగా, ప్రస్తుతం షోకు సంబంధించి సన్నాహాలు చేస్తున్నారు. షోకి హోస్ట్‌గా కింగ్ నాగార్జుననే కొనసాగనున్నారని అధికారికంగా వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం, మేకర్స్ ఈ సీజన్‌లో కొన్ని కీలక మార్పులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సీక్రెట్ రూమ్, రీ-ఎంట్రీ వంటి పాత కాన్సెప్ట్‌లను తప్పించాలన్న ఆలోచనలో ఉన్నారు. వీటి బదులుగా కొత్త మైండ్ గేమ్స్, ఇంటెన్స్ డ్రామా అంశాలపై ఎక్కువగా ఫోకస్ చేయనున్నారు. ఎలిమినేషన్ ప్రాసెస్‌కి సంబంధించి కూడా కొన్ని నూతన నియమాలు ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. గత సీజన్‌లో శారీరక శ్రమ ఎక్కువగా ఉండటం వలన,కొందరు కంటెస్టెంట్లకు ఒత్తిడికి గురైనట్టు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఈ సీజన్‌లో మానసిక స్థైర్యం, వ్యక్తిత్వ ప్రదర్శన, సామాజిక పరిపక్వత వంటి అంశాలపై ఎక్కువగా ఆధారపడే టాస్కులు ప్లాన్ చేస్తున్నారు. సెలబ్రిటీలతో పాటు సామాన్యులని సైతం ఈసారి బిగ్ బాస్ షోలోకి తీసుకోబోతున్నట్టు తెలుస్తుంది. బిగ్ బాస్ తెలుగు 9 మునుపటి సీజన్లను మించేలా మేకర్స్ ప్రత్యేక కసరత్తు చేస్తున్నారు. బిగ్ బాస్ షోలో పాల్గొనే కంటెస్టెంట్ల జాబితాలో రీతూ చౌదరి పేరు హైలెట్ అవుతోంది. ఆమెకు ఒకింత భారీ స్థాయిలోనే రెమ్యునరేషన్ ఆఫర్ చేశారని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్.నవ్య స్వామి, సుమంత్ అశ్విన్, జ్యోతి రాయ్ లతో పాటు కల్పికా గణేష్, తేజస్విని గౌడ, అలేఖ్య సిస్టర్స్ లో ఒకరు, ఆర్జే రాజ్, శ్రావణి వర్మ, సాయికిరణ్, దీపికా, ఈకనాథ్, దెబ్జానీ, మరి కొందరు ప్రముఖ సెలబ్రిటీలు ఈ షోలో పాల్గొనే ఛాన్స్ అయితే ఉంది.

# కృతి అందాల మాయ..

లేటెస్ట్ గా కృతిశెట్టి షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో ఫ్రెష్ బ్రీజ్‌లా కనిపిస్తున్నాయి. ప్యాషన్ ప్రపంచంలో తనదైన మార్క్ వేసుకుంటున్న కృతి, లైట్ బ్లూ కలర్ ట్రెడిషనల్ డ్రెస్‌లో సింప్లిసిటీకి సెన్సిబిలిటీని జోడించి, స్టన్నింగ్ లుక్స్‌తో ఫ్యాన్స్‌ని ఆకట్టుకుంటోంది. ఆమె వేసుకున్న బ్యూటిఫుల్ జ్యువెలరీ, క్లోజ్ అప్ కెప్చుర్స్ లో ఎక్స్‌ప్రెషన్స్‌ను ఎలివేట్ చేస్తూ, ఆమె నేచురల్ గ్లో, క్యూట్ స్మైల్ కి మిలియన్ డాలర్ అటిట్యూడ్ జతయ్యింది. ఫోటోలలో కృతి ఒకసారి మాయాజాలంలా చూస్తే, ఇంకోసారి మనసుకు హత్తుకునేలా స్టైలిస్తూ చూపించింది. ట్రెడిషనల్ దుస్తుల్లోనూ ఎంతగా స్టైలిష్ గా కనిపించొచ్చో, ప్రూవ్ చేసింది. కళ్లలో ఉన్న ఎమోషన్, ముఖంలో కనిపించే ఫ్రెష్‌నెస్ ఆమె ఫోటోలకు స్పెషల్ ఫీల్ తీసుకొచ్చింది. జువెలరీ, మేకప్, హెయిర్ స్టైల్ అన్నింటిలోనూ ఒక సాఫ్ట్ టచ్ కనిపిస్తోంది. ఫోటో గ్రఫీ, స్టైలింగ్ పరంగా కూడా ఆమె టీమ్ హైలెట్ అయింది. కృతిశెట్టి కెరీర్ విషయానికి వస్తే, ఆమె 'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'శ్యామ్ సింగా రాయ్', 'బంగార్రాజు', 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' లాంటి సినిమాల్లో నటించి, యూత్ ఆడి యన్స్‌కు చేరువ అయింది. హిట్ ఆఫర్లతో పాటు, వరుసగా స్టార్ హీరోలతో కూడా అవకాశం అందుకుంటోంది. కానీ ఇటీవల వచ్చిన కొన్ని చిత్రాలు మిక్స్‌డ్ టాక్ రావడంతో, ఆమెకు హిట్ సినిమాఅవసరం అయినపరిస్థితి కనిపిస్తోంది. ఇటీవలే మోడ్రన్ గ్లామర్ ఫోటోషూట్‌లు షేర్ చేస్తూ, యువతను, ఫ్యాషన్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది కృతి. రొటీన్ స్టైలింగ్‌కు భిన్నంగా, ట్రెడిషనల్ వేర్‌లో కూడా తనదైన మార్క్ చూపిస్తోంది. ఫ్యాన్స్ కామెంట్స్‌లో ఆమె న్యాచురల్ బ్యూటీని, నవ్వును ప్రత్యేకంగా మెచ్చుకుంటున్నారు. ఇక అప్‌కమింగ్ ప్రాజెక్ట్స్‌తో పాటు ఇలాంటి యునిక్ ఫోటోషూట్లతో కృతిశెట్టి తన మార్క్‌ను మరింత బలపర్చేందుకు ప్రయత్నిస్తోంది.

# బాధ్యతల్లో బందీ..!



కార్పొరేట్‌సంస్థల విజయాల్లో మహిళా నాయకులు కీలకపాత్ర పోషిస్తున్నారు. అదే సమయంలో.. వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం లో మాత్రం వెనకబడి పోతున్నారు. నాయకత్వ బాధ్యతల్లో ఉన్న మహిళలు.. ఆ విధుల్లో బందీలుగా మారుతున్నారు. అనేక మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ఈ విషయాలను పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సంస్థల అభివృద్ధి కోసం కృషిచేస్తున్నవారి శ్రేయస్సును కార్పొరేట్ సంస్థలు గాలికి వదిలేస్తున్నాయని విమర్శిస్తున్నాయి. కార్పొరేట్ సంస్థలను విజయతీరాలకు చేర్చాలంటే ఎన్నో అడ్డంకులను అధిగమించాలి. మరెన్నో సవాళ్లను ఎదుర్కోవాలి.

ఈక్రమం లో నాయకత్వ స్థానాల్లో కీలకంగా ఉన్న మహిళలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారట. ఈసమస్య కంటికికనిపించకుండా.. చాపకి ంది నీరులా విస్తరిస్తున్నదట. ఫలితంగా, లేడీబాస్‌లు ఎక్కువగా బర్న్ అవుట్ అవుతున్నారు. ఈ సంక్షోభం.. భవిష్యత్తులో తీవ్రమైన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉన్నదని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం.. మహిళలు ద్విపాత్రాభి నయం చేయడమేనని చెబుతున్నారు. నాయకత్వ స్థానాల్లో ఉన్న మహి ళలు.. వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడంతోపాటు ఊపిరి సలపని పనులతో సతమతం అవుతుంటారు.

అదే సమయంలో ఇంటి బాధ్యతల ను కూడా నిర్వహిస్తుంటారు. ఇక పురుషులతో పోలిస్తే.. మహిళా నాయకులపైనే అధిక అంచనాలు ఉంటున్నాయి. ఈ కారణం కూడా వారిపై ఒత్తిడిని పెంచుతున్నదని ప్రముఖ కన్సల్టింగ్ సంస్థలు నిర్వహించిన అధ్యయనాల్లో తేల్చాయి. ఉన్నత స్థానాల్లో ఉండే పురుషుల్లో 31శాతం మంది మెంటల్లీ బర్న్ అవుట్ అవుతుండగా.. మహిళల వాటా 43 శాతం ఉన్నదని వెల్లడిస్తున్నాయి. పెద్దస్థాయిలో పని ఒత్తిడిని ఎదుర్కొంటున్న మహిళల్లో హృద్రోగాలు వచ్చే అవకాశం 50% ఎక్కువగా ఉన్నదని తేలింది. ఆందోళన, నిరాశలో కూరుకుపోయే ప్రమాదం పురుషులతో పోలిస్తే.. 1.6 రెట్లు ఎక్కువట. అధిక ఒత్తిడితో పనిచేసే మహిళల్లో నిద్రలేమి, జీవక్రియలు మందగించడం, రోగ నిరోధక వ్యవస్థ పనితీరు కూడా తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215